మార్చి 2025

# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక



International Women's Day

#IWD2025 #AccelerateAction

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

www.internationalwomensday.com

RNI No. TELTEL/2011/39497 MARCH 2025 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st March Date of Posting:8th March




Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001



చైతన్యం సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

మార్చి 2025

సంపుటి -14 సంచిక - 6

వ్యవస్థాపక సంపాదకురాలు
**తీగవరపు శాంతి**

## ఈ సంచికలో....

సంపాదకీయం 4

గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ 7

ఛాంపియన్స్ ట్రోఫీ 8

వార్తా విశేషాలు 9

బ్రహ్మ ఖండం 37

జ్యోతిర్లింగ యాత్ర 39

టి డబ్ల్యుజెఎఫ్ 43

కలియుగ ప్రత్యక్ష దైవం 45

సహజీవనం 47

మధురస్వప్నం 50

రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి 8న మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఓ చారిత్రాత్మక ఉద్యమమే మహిళా దినోత్సవంగా మారింది. నేటి సమాజంలో మహిళలు ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ఆధునిక మహిళలు పురుషులపై ఆధారపడకుండా, ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా, ఆత్మ విశ్వాసం తో, పురుషులతో సమానంగా ముందడుగు వేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే పురుషునికంటే స్త్రీ మేధా సంపత్తి గొప్పది.ఓర్పు, సహనం, చాకచక్యంతో, తన తెలివితేటలతో ఎన్ని పనులైనా ఒకేసారి పురుషుల కన్నా మిన్నగా ఎంతో సమర్థవంతంగా స్త్రీ నిర్వహించగలదు. కానీ ఈనాటి స్త్రీ పురుషులిద్దరూ కుటుంబ వ్యవస్థ కి ప్రాధాన్యత నివ్వకుండా, తమ అధికారం నెగ్గించుకోవడం కోసం మాత్రమే చూస్తున్నారు. మనస్సును గెలుచుకోవడం మానేసి, మనిషిని గెలిచామా? లేదా? అనే చూస్తున్నారు. ఆర్థికంగా ఆధారపడవలసిన అవసరం లేదని అనుకుంటున్నారు. కాని వృత్తి, చదువు వేరు, కుటుంబం వేరు అని భావించక, కుటుంబాలు కూలదోసుకునే వారు ఎక్కువయ్యారు.

తెలంగాణ వార్తలు :

భారాస అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చింది రెండ్రోజులు.. తీసుకున్న జీతం 57 లక్షలు: రేవంత్ రెడ్డి

భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదని, అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని, సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేస్తూ, కేసీఆర్ శాసన సభకు వచ్చింది రెండు సార్లు మాత్రమే. శాసన సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా,డిసెంబర్ 2023 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు, ఆయన తీసుకున్న జీతం రూ 57, 84,124. కోవిడ్ లో వర్క్ ఫ్రమ్ హోమ్ ఫెసిలిటీ ఉండేది. ఇప్పుడు అది కుడా లేదు. రాజకీయాల్లో అటువంటివి ఏమైనా ఉంటాయా? వారి బాధ్యతలు నెరవేర్చడం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

సోషల్ మీడియాలో భారాస కామెంట్లతో చాలా ఇబ్బంది పడ్డా :మంత్రి సీతక్క

సోషల్ మీడియాలో భారాస, ఇతరులు వాడిన పదజాలంపై చాలా ఇబ్బంది పడ్డానని, సీఎం సోషల్ మీడియాలో కామెంట్లపై సభలో మాట్లాడటం తనకు ఉపశమనం కలిగించిందని మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సీతక్క అన్నారు. సోషల్ మీడియా పోస్టులు కొన్ని సార్లు నా ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీశాయని, ప్రజల కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేస్తున్న సమయంలో తన ఫోటోలను మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్ర వేదనకు గురయ్యానని సీతక్క అన్నారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే కష్టం. అలాంటిది ఈ స్థాయికి వచ్చినా ఇబ్బంది పెడుతున్నారు కుటుంబాలను బజారుకీడుస్తున్నారు అని సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.

అడ్డగోలు పోస్టులు పెడితే జైలుకే --- సీఎం రేవంత్ రెడ్డి

పాత్రికేయుల ముసుగులో కుటుంబసభ్యులపై అసభ్య పోస్టులు పెడుతూ ఇంట్లో ఉన్న ఆడవారిని వదిలిపెట్టకుండా సామాజిక మాధ్యమాల మాటున అడ్డగోలుగా తిడుతున్న వారిని, వారికి వంత పాడుతున్న వారిని ఉప్పు పాతరేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. విష సంస్కృతిని అంతం చేస్తానని, చట్టాలు చేసైనా ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని, వారిని శిక్షించి తీరుతామన్నారు.

అప్పులు అవినీతితో పాటు అన్ని విషయాల్లో కేసీఆర్ తో రేవంత్ రెడ్డి పోటీ -- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1 లక్ష కోట్లు అప్పు చేసిందని, అప్పులు, అవినీతితో పాటు అన్ని విషయాల్లో కేసీఆర్, రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నారని కేంద్ర మంత్రి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. గతంలో భారాస ఇదే తీరుగా వ్యవహరించింది. కేసీఆర్ కు మీకు తేడా ఏంటో చెప్పాలి అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

అధికారం రెండో సారి మీ కలే

రెండో సారి అధికారం లోకి వస్తాం ... అది మీ కలే.. ప్రజల్లో మీ పై వ్యతిరేకత ఉంది. మీ పాలనకు పతనం ప్రారంభమైంది అని భారాస మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ధ్వజమెత్తారు. రాజకీయాల్లో భాషను కలుషితం చేసింది మీరే. మీరు భాష గురించి మాట్లాడారు. అసెంబ్లీ లో బూతులపై నీతులు చెప్పే ప్రయత్నం చేశారు. గతంలో కేసీఆర్ ను ఉద్దేశించి కాల్చి పడేయాలని మాట్లాడారు. నా ఎత్తు గురించి అడ్డగోలుగా మాట్లాడారు. అసెంబ్లీ లో మీరు అబద్ధాలను అడ్డగోలుగా ఎలా మాట్లాడచ్చో చూపించారు అని తెలంగాణ భవన్ లో హరీశ్ రావు అన్నారు .

ఆంధ్రప్రదేశ్ వార్తలు : రాష్ట్రానికి 'టెస్లా'ను రప్పిద్దాం -- ప్రయత్నాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం అమెరికాకు చెందిన దిగ్గజ సంస్థ, ఆటోమోటివ్, క్లీన్ ఎనర్జీ కంపెనీ టెస్లా కార్ల తయారీ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఏఐ సాంకేతికతతో రూపొందించిన విద్యుత్ వాహనాలను మన దేశంలోకి ప్రవేశపెట్టేందుకు టెస్లా ఆసక్తి చూపుతుండడంతో, దీన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అవకాశంగా మలచుకోవాలని ప్రయత్నిస్తోంది. గత నెలలో మంత్రి లోకేశ్ అమెరికా పర్యటనలో భాగంగా టెక్సాస్ లోని ఆ సంస్థ ప్రతినిధులను కలిసి, పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు .

అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర ---- ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

గత ముఖ్యమంత్రి ప్రజలతో ఎప్పుడైనా సమావేశాలు నిర్వహించారా? వారి సమస్యలు విన్నారా? పరదాలు కట్టుకుని తిరిగేవారు. విమానాల్లో వచ్చినా చెట్లు నరుకుతూ పోయేవారు. మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో, పరిసరాలను అలాగే ఉంచుకోవాలి. అప్పుడే రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటుంది. దీనికోసం నెలలో మూడో శనివారం అందరం కలిసి పని చేసి, స్వచ్ఛాంధ్ర సాధించుకుందాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

జాతీయ వార్తలు :

పాక్ తో చేసిన ప్రతి ప్రయత్నానికి ద్రోహం ఎదురైంది ---ప్రధాని మోదీ

పాకిస్తాన్ తో శాంతి కోసం చేసిన ప్రతి ప్రయత్నానికి ద్రోహం, శత్రుత్వం ఎదురయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రెండు దేశాలు కొత్త ప్రయాణం ప్రారంభించాలనే ఉద్దేశంతో 2014 లో తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు, ప్రస్తుతం పొరుగు దేశాలు కూడా శాంతిని కోరుకుంటున్నట్లు భావిస్తున్నానన్నారు. ఈ మేరకు అమెరికాకు చెందిన కృత్రిమ మేధ (ఏఐ ) పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్ మాన్ కు ఇచ్చిన పాడ్ కాస్ట్ ముఖాముఖిలో ప్రధాని మోడీ వెల్లడించారు.

కులం గురించి ఎవరైనా మాట్లాడితే ఊరుకోను --- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

కుల వివక్షపై ఎవరైనా మాట్లాడితే ఊరుకోనని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేసారు. కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదన్నారు. ఎన్నికల్లో ఓడినంత మాత్రాన సర్వం కోల్పోయినట్లు కాదని చెబుతుంటా ... విలువల విషయంలో రాజీ పడను అని తెలిపారు. ఎవరిపైనా వివక్ష చూపరాదని మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగిన సెంట్రల్ ఇండియా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ స్నాతకోత్సవంలో గడ్కరీ మాట్లాడారు.

పాక్ ది మతోన్మాద మనస్తత్వం ---- పాక్ ను ఎండగట్టిన భారత్

అంతర్జాతీయ వేదికగా భారత్ పై నింద లేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు తప్పలేదు. సంబంధం లేని అంశాల్లోకి జమ్మూకాశ్మీర్ ప్రస్తావనను తీసుకొచ్చిన దాయాది కి న్యూఢిల్లీ గట్టిగా బదులిచ్చింది. ఆ దేశానిది మతోన్మాద మనస్తత్వమని, ఇలాంటి వ్యాఖ్యలతో అబద్ధాలను నిజం చేయలేదని, సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరని చురకలంటించింది.

పార్టీ కార్యక్రమాలకు భద్రత కల్పిస్తే రుసుములు వసూలు చేయాల్సిందే---హైకోర్టు స్పష్టీకరణ

రాజకీయ పార్టీల ర్యాలీలు, సభలకు భద్రత కల్పించడం పోలీసుల పని కాదని, ఇకపై అలాంటి వాటికి సూచించిన మొత్తాన్ని సంబంధిత పార్టీ నుంచి వసూలు చేయాలని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది. ఎన్డీయే ఆధ్వర్యంలో కులగణనపై ర్యాలీకి అనుమతి కోరుతూ ఆ పార్టీ కార్య నిర్వాహకుడు శశి-కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఈ వ్యాజ్యాన్ని న్యాయమూర్తి జస్టిస్ ఇలంతిరైయన్ విచారిం-చారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి నిబంధనలతో కూడిన అనుమతి ఇవ్వాలని, పోలీసులు భద్రత కల్పించినందుకు రూ. 25 వేల రుసుము ఆ పార్టీ చెల్లించాలని ఆదేశించడం జరిగింది.

అంతర్జాతీయ వార్తలు:

కొలంబియా విశ్వవిద్యాలయం కట్టడికి ట్రంప్ యత్నం

పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు విస్తృతంగా జరిగిన కొలంబియా విశ్వవిద్యాలయాన్ని కట్టడి చేయడానికి డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నడుం బిగించింది.

హూతీలపై అమెరికా భీకర దాడులు --- 31 మంది మృతి

యెమెన్ లోని హూతీలపై అమెరికాలోని ట్రంప్ సర్కారు సైనిక చర్యను మొదలు పెట్టింది. యెమెన్ రాజధాని సనా, సదా, ఆల్ బైదా, దాడులే లక్ష్యంగా దాడులు జరిగాయి. ఇప్పటివరకు 31 మంది మృతి చెందగా, 101 మంది గాయపడినట్లు హూతీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో మహిళలు, చి-న్నారులే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అమెరికా నౌకలు, విమానాలపై హూతీలు దాడులు చేయ-డాన్ని సహించేది లేదని యూఎస్ 'సెంట్రల్ కమాండ్' పేర్కొంది. ట్రంప్ తో హెలికాప్టర్ ఎక్కిన మస్క్ కుమారుడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ నాలుగేళ్ల కుమారుడు అమెరికా అధ్యక్ష భవనం శ్వేత సౌధం గార్డెన్ లో అమెరికా అధ్యక్షునితో కలిసి నడుస్తున్న దృశ్యాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఫ్లోరి-డాలోని ట్రంప్ నివాసానికి ట్రంప్ తో పాటు మెరైన్ వన్ హెలికాప్టర్ ఎక్కి వెళ్లడం నెట్టింట వైరల్ గా మారింది.

9 నెలలు గడిపిన సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్ లు- సునీతా విలియమ్స్ అదనపు జీతం ఎంత ?

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఎనిమిది రోజుల పర్యటనకు వెళ్లిన సునీతా విలియమ్స్, బుక్ విల్ మోర్ లు, సుమారు 9 నెలలు అక్కడే గడపాల్సి వచ్చింది. చివరకు స్పేస్ ఎక్స్ డ్రాగన్ వెళ్లడం, ఐఎస్ తో విజయవంతంగా అనుసంధానం కావడంతో ... ఆ ఇద్దరూ భూమ్మీదకు వచ్చేందుకు మార్గం సుగమమైం-ది. నిర్దేశిత సమయం కన్నా ఎక్కువ కాలం పనిచేసిన ఈ వ్యోమగాములకు అదనంగా ఎలాంటి చెల్లింపు-లు ఉండవని, భూమ్మీద సాధారణ పర్యటన చేసినట్లుగానే పరిగణిస్తారని, నాసా విశ్రాంత వ్యోమగామి క్యాడీ కోల్ మన్ పేర్కొన్నారు.

ఈ మహిళాదినోత్సవ సందర్భంగా మహిళలంతా కోరుకునేదేమిటంటే వివక్షలను వదలండి. కుటుంబ బాధ్యతలకు మాత్రమే స్త్రీని పరిమితం చేయకండి. స్త్రీ కూడా మనలాగే సృష్టిలో సమ భాగం అని గుర్తించి పురుషులంతా మసలుకోవాలి. కుటుంబ ప్రతి బాధ్యతా పురుషుడు కూడా సమానంగా పంచుకోవాలి. పురుషులతో సమానంగా అన్ని అవకాశాలు స్త్రీలకు కూడా కల్పిస్తూ, ప్రతి పురుషుడు స్త్రీ ఉన్నతికి తోడ్పడాలి. స్త్రీ పురుషులిద్దరూ అన్ని రంగాల్లో రాణించినప్పుడే స్త్రీ ఎదుగుదలే కాకుండా, కుటుంబం, దేశం కూడా అభి-వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా మన భారతదేశంలో ఇంకా అన్ని రంగాల్లో సమా-నత్వం రాలేదు అనడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా స్త్రీ మన సంస్కృతి సాం-ప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ, ఎంత ఎదిగినా ఒదిగి ఉండి, కుటుంబాన్ని, దేశాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దడంలో ప్రధాన పాత్ర పోషించాలని కోరుకుంటూ ...



సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ అస్తమయం



తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. తిరుపతిలోని తన స్వగృహంలో ఆదివారం తుది శ్వాస విడిచారు. దాదాపు వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వర కల్పన చేసిన గరిమెళ్ల.. ప్రముఖ సంగీత విద్వాంసుడిగా ప్రఖ్యాతిగాంచారు. సంప్రదాయ కర్ణాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు.

తిరుపతి భవానీనగర్‌లోని ఆయన నివాసం నుంచి లీలామహల్ సర్కిల్ వరకు అంతిమయాత్ర జరిగింది. హరిశ్చంద్ర స్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రభుత్వ లాంఛనాలతో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యుల కోరిక మేరకు తిరుపతి నగరంలో గరిమెళ్ల విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు.

శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ 1948 నవంబర్ 9 న రాజమండ్రి లో జన్మించారు. 1978 లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి అన్నమాచార్య ప్రాజెక్ట్ లో స్పెషల్ గ్రేడ్ వోకల్ ఆర్టిస్ట్ గా జాయిన్ అయ్యారు. వెయ్యికి పైగా అన్నమాచార్య కీర్తనలను ఆయన స్వరపరిచారు. వినరో భాగ్యము విష్ణుకథ, చూడరమ్మ సతులాలా, అంతయు నీవే , ఇలా ఎన్నెన్నో అన్నమాచార్య కీర్తనలు వినగానే అందరికీ స్ఫురించే పేరు, వాటిని స్వరపరిచిన 'శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్'. 2020 లో ప్రభుత్వం వారిని సంగీత నాటక అకాడమీ అవార్డుతో సత్కరించింది.

2025 మార్చి 9న ఆయన తిరుపతిలోని తన స్వగృహంలో శ్రీ వేంకటేశ్వర స్వామిలో ఐక్యమయ్యారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని 'చైతన్యం' పత్రిక ప్రార్థిస్తోంది. దుబాయ్ వేదికగా న్యూజిలాం-

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత క్రికెట్ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం




దుబాయ్ వేదికగా న్యూజిలాం-డ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత క్రికెట్ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

తొలుత బ్యాటింగ్ చేసిన న్యూ-జిలాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేయగా ఈ లక్ష్యాన్ని భారత్ 49 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం ఇది మూడోసారి. కాగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శు-భాకాంక్షలు తెలిపారు.



# వార్తా విశేషాలు

## దేశంలో సుమారు లక్షా 65 వేల పోస్ట్ ఆఫీసులు




దేశంలో సుమారు లక్షా 65 వేల పోస్ట్ ఆఫీసులు సేవలను అందిస్తున్నాయని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వీటిలో దాదాపు 16 వేల పోస్టాఫీసులు పట్టణ ప్రాంతాల్లో, లక్షా 49 వేలకు పైగా పోస్టాఫీసులు గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్నాయని వెల్లడించారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ..... దేశంలోని అన్ని విభాగ పోస్టాఫీసులను కంప్యూటరీకరించామని అన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కింద పోస్టాఫీసులు బ్యాంకింగ్, ఇతర డిజిటల్ సేవలను అందించేలా వీలు కల్పించామని కేంద్రమంత్రి వివరించారు.

## నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా (NAI) 135వ వ్యవస్థాపక దినోత్సవం




నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా (NAI) 135వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 'నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా (NAI) 135వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఇండియన్ హెరిటేజ్ త్రూ ఆర్కిటెక్చర్' అనే అంశంపై నిర్వహించిన ప్రదర్శనను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీ-

లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... NAI ప్రస్తుతం ప్రపంచంలోనే అతి-పెద్ద డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని చేస్తోందని, ఒక నెలలో 6 లక్షలకు పైగా పేజీలను భద్రపరుస్తోందని తెలిపారు. ఈ డిజిటలైజేషన్ కార్యక్రమం విజయం జ్ఞాన్ భారతం మిషన్‌కు నాంది పలికిందని గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినందుకు NAIని ఆయన ప్రశంసించారు.ను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... NAI ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని చేస్తోం-దని, ఒక నెలలో 6 లక్షలకు పైగా పేజీలను భద్రపరుస్తోందని తెలిపారు. ఈ డిజిటలైజేషన్ కార్యక్రమం విజయం జ్ఞాన్ భారతం మిషన్‌కు నాంది పలికిందని గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినందుకు NAIని ఆయన ప్రశంసించారు.

## పాకిస్థాన్‌లో రైలు హై జాక్

పాకిస్థాన్‌లో సాయుధ తీవ్రవాదులు బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని ప్రయాణికుల రైలుపై కాల్పులతో దాడి చేసి వందలాది మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకున్నారు. ఈ దాడిలో ఆరుగురు మిలటరీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తామే పాల్పడినట్టు వేర్పాటువాద మిలిటెంట్ సంస్థ బలోచ్ లిబరేషన్ ఆర్మీ (BLA) ప్రకటించింది. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి పెషావర్‌కు సుమారు 400 మంది ప్రయాణికు-లతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలియగానే తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. భద్రతా బలగాలు ఘటనా స్థలానికి చేరు-కున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నా-యని ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు.




పాకిస్థాన్ లో పెషావర్ రైలు హైజాక్ ఘటనలో ఇప్పటివరకు 150 మంది ప్రయాణికులను రక్షించినట్లు పాకిస్తాన్ భద్రతా దళాలు వెల్లడించాయియి. రక్షించబడిన ప్రయాణికులను సమీప పట్టణం మాక్‌కు తరలించి వైద్య సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 27 మంది మిలిటెంట్ల-ను హతమార్చినట్లు ప్రకటించారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోదీ మారిషస్ పర్యటన - ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ అత్యున్నత పౌర పురస్కారం



ప్రధానమంత్రి నరేంద్రమోదీ మారిషస్‌లో పర్యటనలో భాగంగా ఆ దేశాధ్యక్షుడు ధరమ్ గోకుల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మహా కుంభమేళా నుంచి తీసుకెళ్లిన పవిత్ర గంగాజలంతో పాటు పలు బహుమతులను ప్రధానమంత్రి అందజేశారు. అనంతరం అధ్యక్షుడు ఇచ్చిన ప్రత్యేక విందులో నరేంద్రమోదీ పాల్గొన్నారు. అంతకుముందు మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గోలంతో భేటీ అయిన నరేంద్రమోదీ, ఆయనతో కలిసి ఆ దేశ జాతిపిత సీవోసాగర్ రామ్‌గూలం పేరు మీదుగా ఏర్పాటు చేసిన వృక్ష సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఇరు దేశాల ప్రధానులు మొక్కలు నాటిన ఫొటోను నరేంద్రమోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో తన మిత్రుడు నవీన్ కూడా పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాగా మారిషస్ తమ దేశపు అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి ప్రకటించింది. ఈ పురస్కారాన్ని అందుకున్న తొలి భారతీయుడిగా నరేంద్రమోదీ నిలిచారు. దీంతో ఇప్పటి వరకూ 21 అంతర్జాతీయ పురస్కారాలను ప్రధానమంత్రి అందుకున్నారు.



మారిషస్‌లోని చాంప్ డి మార్స్‌లో ఈరోజు జరిగిన మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 140 కోట్ల మంది భారతీయుల తరపున మారిషస్ ప్రజలకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో భాగంగా మారిషస్

అధ్యక్షుడు ధరమ్ గోఖూల్ భారత్ - మారిషస్ భాగస్వామ్యానికి నరేంద్రమోదీ చేసిన కృషికి గాను మారిషస్ అత్యున్నత పౌర పురస్కారమైన కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్ అవార్డును ప్రదానం చేశారు. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్న మొదటి భారతీయుడిగా ప్రధానమంత్రి మోదీ నిలిచారు. మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకల కవాతులో పాల్గొన్న భారత నావికా దళం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## ప్రధాన నగరాలకు విద్యుత్ బస్సులను అందించే అవకాశం

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధాన నగరాలకు విద్యుత్ బస్సులను అందించే అవకాశం ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఈరోజ ఆయన గుంటూరు బస్టాండ్ ను సందర్శించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. పీపీపీ విధానంలో 100 బస్సులను గుంటూరుకు తీసుకువచ్చే అవకాశం ఉందని చెప్పారు. విద్యుత్ బస్సుల నిర్వహణకు 5 ఎకరాల స్థలంలో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ... (వాయిస్... సెకన్లు) ఈ బస్టాండ్ లో ఉన్న 10 ఎకరాల భూమిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై ఆలోచన చేస్తున్నామని చెప్పారు. త్వరలో ఆధునికీకరించి మెరుగైన వసతులను అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్రసహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.



## బడ్జెట్ సమావేశాలు



: పార్లమెంటు రెండవ దశ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. తొలి రోజు పార్లమెంటు ఉభయ సభల్లో గందరగోళ వాతావరణం నెలకొంది. తమిళనాడులో జాతీయ విద్యా విధానం అమలుపై కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలపై డిఎంకె, కాంగ్రెస్ పార్టీ ల నిరసనల నేపథ్యంలో లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. అంతకు ముందు ఉదయం లోక్ సభ సమావేశమైనప్పుడు, డిఎంకె ఎంపి టి సుమతి ప్రశ్నోత్తరాల సమయంలో, తమిళనాడుకు కేంద్ర ప్రాయోజిత పథకానికి సంబంధించిన నిధులను విడుదల చేయలేదనే అంశాన్ని లేవనెత్తారు. దీనికి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ... పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం శ్రీ) పథకానికి సంబందించి కేంద్ర ప్రభుత్వంతో ఎంఓయుపై సంతకం చేయడానికి డిఎంకె అంగీకరించిందని, కానీ తరువాత వెనక్కి తీసుకుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ సైతం నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020ని అమలు చేయడానికి ఎంఓయులపై సంతకం చేశాయని గుర్తు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి సమావేశమైనప్పుడు, డిఎంకె ఎంపి కనిమొళి మాట్లాడుతూ... తమిళనాడు ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానంతో సమస్య ఉందని, డిఎంకె పార్టీ త్రిభాషా విధానాన్ని అంగీకరించదని స్పష్టం చేశారు.

## విపక్షాల ఆందోళన

రాజ్యసభలో సైతం విపక్షాల అనోదళనలతో ఈరోజు గందరగోళ వాతావరణం నెలకొంది. ఉదయం సభ సమావేశమైనప్పుడు, దక్షిణాది రాష్ట్రాల్లోని పార్లమెంట్ నియోజకవర్గాల కుదింపు అంశంతో పాటూ నకిలీ ఓటరు ఐడి నంబర్ల జారీ మొదలగు ఇతర అంశాలపై ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన వాయిదా నోటీసులను రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తిరస్కరించారు. నకిలీ ఓటరు ఐడి నంబర్ల జారీపై కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె ఇతర పార్టీల సభ్యులు నినాదాలు చేశారు. అనంతరం ఈ అంశంపై సభ నుంచి వాకౌట్ చేశారు.

## సావిత్రీ బాయి పూలే వర్ధంతి



ఈ రోజు సామాజిక సంస్కర్త, మహిళా విద్య కోసం పాటుపడిన సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆమెకు నివాళులు అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రీ బాయి పూలేకు నివాళులు అర్పించారు. దేశంలో తొలి ఉపాధ్యాయురాలు, మహిళా విద్య కోసం పాటుపడిన సంఘసంస్కర్త, వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత అని కొనియాడారు. విద్యాభివృద్ధికి, హక్కుల సాధనకు కృషి చేసిన భారతీయ సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## విద్యావంతులైన మహిళలు బలమైన సమాజాన్ని సృష్టిస్తారు - రాష్ట్రపతి



విద్యావంతులైన మహిళలు బలమైన సమాజాన్ని సృష్టిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు బఠిండాలోని పంజాబ్ విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విశ్వవిద్యాలయాలు వివిధ సంస్కృతుల సంగమం అని, దేశ వైవిధ్యం ఇక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులలో ప్రతిబింబిస్తుందన్నారు. ఐక్యత, శ్రేష్ఠతకు

విశ్వవిద్యాలయాలు ఉదాహరణలుగా నిలుస్తాయన్నారు. లక్ష్యాల సాధనకు నైతికతపై ఆధారపడాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. యువ విద్యార్థులు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి పేర్కొన్నారు

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

ఒంటిమిట్టలో శ్రీరామచంద్రుని బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 5 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. ఈరోజు ఆయన కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో నిర్వహించిన మహాసంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం, ఏప్రిల్ 11న సీతారాముల కళ్యాణం జరగనున్న వేదికను పరిశీలించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. కాగా రాముల వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు



## ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్

ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ (WPA GP) 2025 ఈ రోజు మధ్యాహ్నం న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభమయ్యింది. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 145 మంది భారతీయులు, 20 దేశాల నుండి 105 మంది అంతర్జాతీయ పోటీదారులతో మొత్తం 250 మంది పారా-అథ్లెట్లు పాల్గొంటారు. వారు 90 అథ్లెటిక్స్ పోటీలలో పోటీపడతారు. ఇది భారతదేశం ఇప్పటివరకు నిర్వహించిన అతిపెద్ద పారా-అథ్లెటిక్స్ ఈవెంట్‌లలో ఒకటి

## పైలట్లు శిక్షణ కేంద్రంగాభారత్- కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు



భారత్‌లో పౌర విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. శిక్షణ విమానాల కొ-నుగోలుకు సంబంధించి ఢిల్లీలో ఈరోజు ఏర్పాటు చేసిన కార్యక్ర-మంలో కేంద్రమంత్రి మాట్లాడు-తూ... దేశీయంగా 800కు పైగా విమానాలు సేవలందిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం సుమారు 7 వేల మంది పైలట్లు పని చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే వివిధ సంస్థలు 1700కు పైగా విమానాల కొను-గోలుకు సిద్ధంగా ఉన్నాయని, రాబోయే రోజుల్లో అవి సేవలందించబోతున్నాయన్నారు. దీంతో రానున్న 20 సంవత్సరాల్లో 30 వేల మంది పైలట్లు అవసరమని తెలిపారు. భారత్‌ను పైలట్లు శిక్షణ కేంద్రంగా మా-ర్చేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు..

## దేశంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు- కేంద్ర మంత్రి జె.పి. నడ్డా




రాబోయే మూడు సంవత్సరాల-లో దేశంలోని ప్రతి జిల్లాలో ప్ర-భుత్వ డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను ప్రారంభిస్తామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలియజే-శారు. రాజ్యసభలో ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రి మాట్లాడుతూ... 2025-26లో 200 డేకేర్ క్యాన్సర్ కేంద్రాలు ప్రారంభించనున్నామని అన్నారు. ఆయుష్మాన్ భారత్-పిఎం జన్ ఆరోగ్య యోజన అమలుతో, క్యాన్సర్ రోగులకు స్క్రీనింగ్ తర్వాత 30 రోజుల్లోపు చికిత్స ప్రారంభమవుతుందని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద తక్కువ ధరకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి కేంద్రప్ర-భుత్వం కృషి చేస్తోందని ఆయన తెలియజేశారు.

## అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్రం  చర్యలు



భారతదేశంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. రాజ్యసభలో ఆయన లిఖితపూర్వక సమాధానమిస్తూ.. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 2 వేల 601 మంది బంగ్లాదేశీయులను భారత బలగాలు అదుపులోకి తీసుకున్నాయని తెలిపారు.


ఇరు దేశాల సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, సమగ్ర ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రోలింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్‌లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు, నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతున్నామన్నారు.

బీఎస్ఎఫ్ (BSF) నేతృత్వంలోని 15 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని నిత్యానంద్ రాయ్ వెల్లడించారు.

రబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. రాజ్యసభలో ఆయన లిఖితపూర్వక సమాధానమిస్తూ.. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 2 వేల 601 మంది బంగ్లాదేశీయులను భారత బలగాలు అదుపులోకి తీసుకున్నాయని తెలిపారు.

ఇరు దేశాల సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, సమగ్ర ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రోలింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్‌లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు, నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతున్నామన్నారు. బీఎస్ఎఫ్ (BSF) నేతృత్వంలోని 15 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని నిత్యానంద్ రాయ్ వెల్లడించారు.

# “అబద్ధాల ప్రాతిపదికన రాష్ట్రాన్ని నడపదలచుకోలేదు” ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి




“అబద్ధాల ప్రాతిపదికన రాష్ట్రాన్ని నడపదలచుకోలేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలకు వివరించి, ప్రజల అనుమతి తీసుకుని రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తాను” అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో అందరం కలిసికట్టుగా ముందుకు నడుద్దామని పిలుపునిచ్చారు.

ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్లు, ఫ్యాకల్టీ ఉద్యోగాలకు ఎంపికైన 1532 మంది అభ్యర్థులకు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన “ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండుగ” కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ పత్రాలు అందుకున్న అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ కంకణబద్ధులై పనిచేయాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర చాలా క్రియాశీలకమైంది. గత ప్రభుత్వంలో నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధి కనబరచలేదు. నియామకాలకు సంబంధించి న్యాయస్థానాల్లో కేసులు ఏళ్ల తరబడి వాయిదా పడుతుంటే ఒక్కొక్కటిగా చిక్కుముడులను విప్పుకుంటూ నియామకాలను పూర్తి చేశాం.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో 57,946 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ ఉద్యమానికి పునాదిగా నిలిచిన నిరుద్యోగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి మాకుంది. ఒక్క ఏడాది కాలంలో ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన రాష్ట్రం దేశంలోనే మరొకటి లేదు.

ఇది నాకు ఆత్మ సంతృప్తినిచ్చిన సందర్భం. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 55 రోజుల్లో డీఎస్సీ నిర్వహించి 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం.

మీకు వచ్చిన ఉద్యోగం కుటుంబ భవిష్యత్తే కాదు, భవిష్యత్తు తరాలను కూడా తీర్చిదిద్దడానికి ఉపయోగపడాలి. దేశ భవిష్యత్తు విద్యా శాఖతో ముడిపడి ఉంది. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉంది. విద్యా శాఖకు కేటాయించే నిధులు ఖర్చు కాదు. భవిష్యత్ తరాలకు పెట్టుబడి.

విద్యలో కేరళతో పోటీ పడి రాణించాల్సిన తెలంగాణ ఈరోజు కింది నుంచి రెండో మూడో స్థానంలోకి పడిపోయిందంటే తెలంగాణ జాతికి అవమానం. వాస్తవాలను అంచనా వేసుకుని, వాస్తవాల మీద చర్చించుకుని భవిష్యత్తుకు ప్రణాళికలను తయారు చేసుకున్నప్పుడే తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంచుకోవడానికి దోహదపడుతుంది.

ప్రభుత్వ రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో అత్యుత్తమ ప్రమాణాలు, అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నప్పటికీ అంతగా అనుభవం లేని ప్రైవేటు స్కూళ్లల్లో ఎక్కువ మంది పిల్లలు ఎందుకు చదువుతున్నారు. ప్రైవేటు స్కూళ్లతో ఎందుకు పోటీ పడలేకపోతున్నామో ఒక్కసారి ఆలోచించాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతోంది. విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇది ఆందోళన కలిగించే పరిణామం. ఇంత ఖర్చు పెడుతున్నా ఫలితాలు సాధించలేకపోతే వృథా. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. చర్చించుకోవలసిన అవసరం ఉంది. లోపాలను సరిదిద్దుకోవలసిన అవసరం ఉంది.

అందుకే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేడెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నాం. అందుకోసం 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాం. ప్రతి ఏటా లక్షలాది మంది ఇంజనీరింగ్ ఉత్తీర్ణులవుతున్నా, స్కిల్స్ లేని కారణంగా వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు. వీటన్నంటిని గమనించే తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం.

క్రీడలు దేశ ప్రతిష్టను పెంచుతాయి. దేశంలో ఇంత జనాభా ఉన్నప్పటికీ క్రీడల్లో రాణించలేకపోతున్నాం. కోట్లాది ప్రజలున్నా ఒలింపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా సాధించలేకపోతున్నాం. విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ఉద్యోగాల్లో చేరిన తర్వాత స్కూళ్లు, కాలేజీల్లో మట్టిలో మాణిక్యాలను వెలికితీసి క్రీడాకారులను తయారు చేయాలి. ప్రభుత్వ పరంగా కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి. ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలి” అని ముఖ్యమంత్రి గారు వివరించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శాసనసభ బడ్జెట్ సమావేశాలు

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. గవర్నర్ శాసనసభకు విచ్చేసిన సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇతర ముఖ్యులు వారికి సాదరంగా స్వాగతం పలికారు.

అంతకుముందు ప్రభుత్వ విప్‌లు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, శాసనసభ కార్యదర్శి, ఇతర అధికారులు సభా నాయకుడు, ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు. ప్రజల ఆకాం-



క్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను గవర్నర్ తన ప్రసంగంలో సమగ్రంగా వివరించారు.

అన్ని రంగాల్లో సమృద్ధిని సాధిస్తూ, పురోగతిలో దేశానికి దిక్సూచిగా తెలంగాణను నిలబెట్టే నిర్మాణానికి అందరం సంఘటితంగా, విశ్వాసంతో, నిబద్ధతతో కలిసి ముందుకు సాగుదామని రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. అవకాశాలకు నెలవుగా, అభివృద్ధి మార్గంలో సాధికారత కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది. ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పరిపుష్టి, సాంకేతిక విజ్ఞానంలో ఆధునికత, సామాజిక న్యాయం వంటి అంశాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవబోతోందని గవర్నర్ ఉద్ఘాటించారు.

శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలతో పాటు ఉజ్వలమైన భవిష్యత్తుకు తెలంగాణ అభివృద్ధికి రూపుదిద్దుకున్న ప్రణాళికలను గవర్నర్ తన ప్రసంగంలో ఆవిష్కరించారు.

యువ నాయకుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పాలసీ, ప్రతి కార్యక్రమం, ప్రతి సంస్కరణ అవకాశాలు కల్పించడానికి, ప్రజల సాధికారత కోసం, సమ్మిళిత వృద్ధి కోసమని స్పష్టమైన విజన్‌తో నిర్దేశించబడిందని గవర్నర్ వివరించారు. బడ్జెట్ కేవలం అంకెల కూర్పు కాదని, భవిష్యత్తు కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబమని పేర్కొన్నారు. గవర్నర్ తన ప్రసంగంలో..

“నా తెలంగాణ ఒక అసాధారణ పరివర్తనకు చేరువలో ఉంది. ప్రభుత్వం ప్రతి పౌరుని ఆకాంక్షలను నెరవేర్చి దేశానికి ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళుతున్నాం. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలకు అనుగుణంగా అపరి-మితమైన అవకాశాలతో తెలంగాణ తన ప్రయాణాన్ని వేగవంతం చేస్తూ అభివృద్ధికి ఒక దిక్సూచిలా, ఒక మోడల్ రాష్ట్రంగా ఉండాలని భావిస్తోంది.

జయ జయహే తెలంగాణ – జననీ జయ కేతనం.. తెలంగాణ గేయం రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడమే కాకుండా భవిష్యత్తు కోసం ఆశను, స్ఫూర్తిని నింపుతోంది.

రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం ద్వారా ప్రభుత్వం సాహసోపేతమైన మార్పు దిశగా ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. సామాజిక న్యాయాన్ని అందించే దిశగా ఇటీవల నిర్వహించిన సర్వే ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించడానికి ప్రభు-త్వం ఒక బిల్లును ప్రతిపాదించింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసుల ఆధారం ఎస్సీ ఉప వర్గీక-రణపై బిల్లును ప్రవేశపెట్టనుంది.

గ్రామీణ పాలనను బలోపేతం చేయడం, భూ సంబంధిత సేవలను సరళతరం చేయడం, భూ సమస్య-లను సకాలంలో పరిష్కరించడం వంటి భూ పరిపాలనను క్రమబద్ధీకరించి, పౌరులందరికీ భూ భద్రత కల్పించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఇంధన రంగంలో భద్రత, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగావకా-శాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన ఇంధనంలో అగ్రగామిగా ఉండేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రోడ్ మ్యాప్‌ను ప్రకటించాం.

రైతులు రాష్ట్రానికి ప్రాణం లాంటివారు. వ్యవసాయ రంగాన్ని పటిష్టపరచడానికి, భవిష్యత్తు అవసరాల-కు సిద్ధంగా ఉండేలా ఒక ప్రత్యేక సంస్థగా ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రికార్డుతో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ ఆవిర్భవించింది. రాష్ట్రంలో రూ. 20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు 2 లక్షల చొప్పున పంట రుణమాఫీని అమలు చేసింది. రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచాం.

రాష్ట్ర ప్రయోజనాలను కాపడటానికి కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయబద్ధమైన వాటా కోసం ట్రిబ్యునల్ II ముందు బలంగా వాదనను వినిపించింది.

మహిళల సాధికారత, రక్షణ సమాన అవకాశాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహా-లక్ష్మి పథకం ద్వారా 149.63 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం, తద్వారా మహిళలకు 500.95 కోట్లు ఆదా చేసింది.

ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా ఒక లక్ష కోట్ల ఆర్థిక సహాయంతో లక్ష మంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తోంది. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తూ రూ. 500 లకు ఎల్పీజీ సిలిండర్ అందిస్తోంది.

యువజన సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలు గల ప్రతిభావంతులను అందించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంట-ర్లను (#ATC) అందించే కార్యక్రమం చేపట్టాం.

గత సంవత్సర కాలంలో 55 వేల మందికి పైగా యువతీ యువకులను ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీ చేశాం. క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ

ఏర్పాటుకు బిల్లును ఆమోదించాం. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మెటిక్ చార్జీలను పెంచాం.

మెట్రో రైలు నెట్ వర్క్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు వంటి ప్రాజెక్టులతో దేశంలోనే నెట్ జీరో సిటీగా ఆవిర్భవించాలన్న ఆకాంక్షతో ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడానికి ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తోంది. 7 మండలాలు, 56 గ్రామాలతో 765 చ.కి. మీ విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్ సిటీ దేశంలో పట్టణాభివృద్ధిలో ఒక నమూగా నిలువబోతోంది" అని గవర్నర్ వివరించారు.

మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆరోగ్యశ్రీ పథకం కింద కుటుంబానికి 10 లక్షలకు పెంపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు గృహ నిర్మాణం, విద్య, ఉపాధికి తీసుకున్న చర్యలు, రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా పారిశ్రామిక వృద్ధి సాధన, పెట్టుబడులను ఆకర్షించడం, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఐటీ హబ్‌ల విస్తరణ, ఏఐ, డేటా సెంటర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ తన హోదాను సుస్థిరం చేసుకుంటున్న విధానాలు.. వంటి అనేక అంశాలల్లో తెలంగాణ లక్ష్యాలను గవర్నర్ గారు తన ప్రసంగంలో ప్రస్తావించారు.

## సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం



సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్‌ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వీసీ తో సీఎం ఫోన్ లో మాట్లాడారు.

గిరిజన విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెరిగేలా సమ్మక్క-సారక్క యూనివర్సిటీ పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి గారు వైస్ ఛాన్సలర్ కి సూచించారు.

సమ్మక్క-సారక్క యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని, రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకొని వస్తే, అన్ని అంశాలు చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి గారు తెలిపారు.

## చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ

హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ ఉన్నతస్థాయి ప్రమాణాలతో ప్రపంచస్థాయి యూనివర్సిటీగా ఎదగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రమాణాలతో యూనివర్సిటీలో హాస్టళ్లు, ఆడిటోరియం, క్రీడా మైదానం వంటి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

ప్రపంచ మహిళా దినోత్సవం రోజున హైదరాబాద్ కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (VCIWU) లో 535 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన, చారిత్రాత్మక దర్బారు హాలు పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ఆడబిడ్డల నుంచి కోరుకుంటున్నది ఒక్కటే. మీరంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి. ఉన్నత విద్యలో రాణించాలి. విద్యలో రాణించినప్పుడే కుటుంబాలు బాగుపడుతాయి. ఉన్నత విద్యలో రాణిస్తారని ఆకాంక్షిస్తున్నా" అని అన్నారు.

ప్రస్తుతం ప్రారంభించిన పనులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణాలు పూర్తి కావాలని, అవసరమైతే ఇంకో వంద రెండు వందల కోట్లు కావాలన్నా నిధులు కేటాయిస్తాం. రెండు మూడేళ్లలో ఈ పనులన్నీ పూర్తి కావాలి. ఈ యూనివర్సిటీ ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ లాంటి అంతర్జాతీయ యూనివర్సిటీలతో ఈ యూనివర్సిటీ పోటీ పడి రాణించాలని కోరారు.

1924 లో కేవలం ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమైన మహిళా విద్యాలయం ఈరోజు దాదాపు 7 వేలకు చేరుకోవడమే కాకుండా ఒక యూనివర్సిటీగా రూపుదిద్దుకోవడం శుభపరిణామమని అన్నారు.

గడీలకు, జమిందార్లకు వ్యతిరేకంగా పోరాటానికి, పౌరుషానికి ప్రతిరూపమైన చాకలి ఐలమ్మ పేరును వర్సిటీకి పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. చట్ట సభల్లో అడుగుపెట్టడానికి అందరూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, అప్పుడే తెలంగాణ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, అసదుద్దీన్ ఓవైసీ, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్యా మండలి చైర్మన్, వర్సిటీ వైఎస్ చాన్సలర్ సూర్య ధనుంజయ తో పాటు ఆయా యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమాజంలో సామాజిక న్యాయానికి పునాది

సమాజంలో సామాజిక న్యాయానికి పునాది వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ(ఆర్థిక , రాజకీయ, విద్య, సామాజిక, న్యాయ) సర్వే పై సామాజికవేత్తలతో స్వతంత్ర హోదాతో సలహా కమిటీ ఏర్పాటు

సమగ్ర సర్వే సమాచారాన్ని విశ్లేషణ చేసి చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా మేధావులు, సామాజిక శాస్త్రవేత్తలు కృషి చేయాలని ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నిపుణుల కమిటీ సర్వే నివేదికను నెల రోజుల్లో ప్రణాళిక శాఖకు అందజేయాలని కోరడం జరిగింది.

ఈ కమిటీలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి చైర్మన్ గా, రిటైర్డ్ ప్రొఫెసర్ కంచ ఐలయ్య వైస్ చైర్మన్ గా, ప్రవీణ్ చక్రవర్తి కన్వీనర్ గా వ్యవహరిస్తారు.

కమిటీ సభ్యులుగా డాక్టర్ సుఖదేవు, రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, శాంత సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, ప్రొఫెసర్ భూక్య భంగ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా జీన్ డ్రీజ్ ఉంటారు.

## అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన.. మూడింటి సమ్మిళితమైన విధానం తెలంగాణ మాడల్

అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన.. కీలకమైన ఈ మూడింటి సమ్మిళితమైన విధానం కొనసాగించడమే తెలంగాణ మాడల్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పోటీ ఇప్పుడు దేశంలోని ముంబై, బెంగుళూరు, ఢిల్లీ నగరాలతో కాదని, న్యూయార్క్, సియోల్, టోక్యో వంటి అంతర్జాతీయ నగరాలతో పోటీ అని చెప్పారు.



ముఖ్యమంత్రి ఢిల్లీలో IndiaToday Conclave-25 లో పాల్గొన్నారు. ఈ వేదికపై ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్, ఇండియా టుడే ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ప్రీతి చౌదరి అడిగిన అనేక సమకాలీన అంశాలపై రేవంత్ రెడ్డి గారు స్పష్టమైన సమాధానాలిచ్చారు. గుజరాత్ రా-

ష్ట్రానిది టెస్ట్ మ్యాచ్ మోడల్ అయితే, తెలంగాణది ట్వంటీ ట్వంటీ మోడల్ అని ఒక ప్రశ్నకు సమాధానంగా అభివర్ణించారు. అనేక అంశాలపై అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానంగా...

"30 వేల ఎకరాల్లో అంతర్జాతీయస్థాయి అత్యంత అద్భుతమైన ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేశాం. అయిదు సంవత్సరాల తర్వాత హైదరాబాద్ నగరాన్ని చూడండి.

హైదరాబాద్ నగరాన్ని ముంబై, బెంగుళూరు, ఢిల్లీతో పోల్చుకోవడం లేదు. న్యూయార్క్, సియోల్, టోక్యో వంటి అంతర్జాతీయ నగరాలతో పోటీ పడుతున్నాం. తెలంగాణ మోడల్‌తో ఎవరూ పోటీ పడలేరు. హైదరాబాద్ అభివృద్ధి ఒక్కరోజులో సాధ్యమైంది కాదు. కుతుబ్ షాహీ కాలం నుంచి ఈ నగరానికి 450 ఏళ్ల చరిత్ర ఉంది. ప్రభుత్వాలు మారినా, ముఖ్యమంత్రులు మారినా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి.

పెట్టుబడుల విషయంలో గుజరాత్ తరహాలోనే దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మిగతా రాష్ట్రాలకు కూడా రాయితీలు ప్రకటించాలి. రాష్ట్ర ప్రజలు మాపై నమ్మకం ఉంచినందున రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై అడగటం మా బాధ్యత.

తెలంగాణకు 7 లక్షల కోట్ల అప్పులున్నాయి. 2014 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 69 కోట్లు మాత్రమే అప్పులుండేవి. ప్రస్తుతం తెలంగాణ ఆదాయం నెలకు 18,500 కోట్లు మాత్రమే. జీతాలకు, అప్పులపై అసలు వడ్డీలకే 13 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం కనీసం నెలకు 500 కోట్లు కేటాయించలేని పరిస్థితులున్నాయి. ఇలాంటి అంశాలపై జాతీయస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

2026 లో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టడానికి ముందు అన్ని రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకోవాలి. దీనిపై ముందు చర్చ జరగాలి. రాజకీయ కోణంలో దక్షిణాదికి నష్టం జరిగే నిర్ణయాలు సరికాదు.

దేశంలో కులగణన ఎందుకు జరగకూడదు. అందులో తప్పేముంది. బీసీల జనాభాను ఎందుకు లెక్కించకూడదు. ఎస్సీ, ఎస్టీ లెక్కలు తేల్చినట్టుగానే బీసీల గణాంకాలు సేకరించడంలో ఇబ్బందేంటి. వారి డిమాండ్ సమంజసమైనప్పుడు బీసీ జనాభా ప్రాతిపదికన వారికి రిజర్వేషన్లు కల్పించడంలో తప్పేముంది. ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఓబీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వకూడదు.

హిందీ నేర్చుకోవడమన్నది ఒక ఐచ్ఛికంగా మాత్రమే ఉండాలి. బలవంతంగా రుద్దకూడదు. కాలేజీల్లో ఫ్రెంచ్, జర్మనీ వంటి ఎన్నో భాషలు ఉన్నాయి. ఎవరికి ఏదిష్టముంటే దాన్ని నేర్చుకుంటారు. హిందీని నేర్చుకోవడాన్ని వ్యతిరేకించడం లేదు. బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించవద్దనేదే మా అభిప్రాయం. హిందీ నేర్చుకోవడం వల్ల ప్రయోజనం ఉందంటే నేర్చుకుంటారు.

హైదరాబాద్ వేదికగా ఒలంపిక్ క్రీడలు నిర్వహించడానికి అవకాశం ఇవ్వాలని ప్రధానమంత్రి మోదీ కి విజ్ఞప్తి చేశాం. క్రీడలకు హైదరాబాద్ ఒక మంచి కేంద్రం. ప్రపంచ మిలటరీ గేమ్స్, నేషనల్ గేమ్స్, ఏషియన్ గేమ్స్ హైదరాబాద్‌లో నిర్వహించాం. ఎంతో మంది ప్రపంచ స్థాయి క్రీడాకారులు తెలంగాణ నుంచి ఉన్నారు. హైదరాబాద్, అహ్మదాబాద్‌లలో ఏది ఉత్తమమైన నగరమో అంతర్జాతీయ ఒలింపిక్ అసోషియేషన్ నిర్ణయించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

## బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు

బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉద్దేశించిన ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే, విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రిమండలి తీర్మానించింది. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫారసులను మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. దీనిపై శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టాలని తీర్మానించింది.

డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు చేసింది.

తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) వివరాలు నమోదు చేసుకోవడానికి రెండోసారి ఇచ్చిన గడువు పూర్తయిన నేపథ్యంలో ఆ వివరాల ఆధారంగా మంత్రిమండలి నిర్ణయాలు తీసుకుంది.

ఎస్సీ వర్గీకరణపై వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని మరోసారి అధ్యయనం చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నివేదికకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఎస్సీ వర్గీకరణపై భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండే విధంగా శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

ప్రతిష్ఠాత్మకమైన ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (FCDA) కి ఆమోదం. శ్రీశైలం హైవే - నాగార్జునసాగర్ హైవే మధ్య ప్రాంతంలో ఓఆర్ఆర్ వెలుపలి నుంచి ఆర్ఆర్ఆర్ బయట 2 కిలోమీటర్ల ప్రాంతం వరకు దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ విస్తరించి ఉంటుంది.

ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కిందకు బదిలీ చేస్తూ తీర్మానించారు. ఫ్యూచర్ సిటీ మొత్తంగా 7 మండలాలు, 56 గ్రామాలతో విస్తరించి ఉంటుంది. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 90 పోస్టులను మంజూరు చేస్తూ ఆమోదించింది.



హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఆర్ఆర్ఆర్ అవతల 2 కిలోమీటర్ల వరకు హెచ్ఎండీఏను విస్తరించారు. 11 జిల్లాల్లో 104 మండలాల్లో 1355 గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి వస్తాయి.

మహిళా సాధికారతకు పట్టం కడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025కు కేబినెట్ ఆమోదం. గ్రామాల్లో సెర్ప్ కింద, పట్టణాల్లో మెప్మా కింద ఉన్న మహిళా సంఘాలు ఇకనుంచి ఒకే గొడుకు కింద తెస్తూ తీర్మానం చేసారు.

మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వానికి కనీస వయసును 18 ఏండ్ల నుంచి 15 ఏండ్లకు కుదింపు, అలాగే సంఘాల్లో కొనసాగడానికి గరిష్ట వయసును 60 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు పెంపు, తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటుకు వీలుగా దేవాదాయ చట్టంలో సవరణలు చేసారు.

2025 - 2030 మధ్య ఐదేళ్లకు గాను టూరిజం పాలసీకి ఆమోదం. రాష్ట్రంలో గుర్తించిన 27 ప్రాంతాలను ప్రత్యేక టూరిస్టు కేంద్రాలుగా తీర్చిదిద్దడం. ఆ ప్రాంతాల అభివృద్ధి చేయడంలో 15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులను రాబట్టేలా పాలసీ చేసారు.

మే నెలలో జరగబోయే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి వచ్చే అతిథులకు ఏ లోటూ లేకుండా ఏర్పాట్లు, 2024 పారా ఒలింపిక్స్ విజేత దీప్తి జీవాంజికి ప్రభుత్వం ఉద్యోగ కల్పనకు నిర్ణయాలు తీసుకున్నారు.

రెవెన్యూ గ్రామాలకు 10,954 గ్రామాలకు రెవెన్యూ అధికారుల నియమాకం. పెద్ద గోల్కొండ సమీపంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి 5 ఎకరాల భూమి కేటాయింపు. కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులకు అనుమతి. అలాగే, గురుకులాలకు మరో 330 పోస్టుల భర్తీకి అనుమతి.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని గంధమల్ల రిజర్వాయర్ కెపాసిటీని 4.28 టీఎంసీ నుంచి 1.28 టీఎంసీకి తగ్గించాలని నిర్ణయం తీసుకుంది.

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి నాయకత్వంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని తీర్మానించింది. పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరక్కుండా ఉద్దేశంతో అఖిల పక్ష సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయాలను కేంద్రానికి నివేదించాలని నిర్ణయం తీసుకుంది.

## కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు

కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని స్పష్టం చేశారు. ప్రధానంగా కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని, గోదావరికి సంబంధించి నికర జలాల వాటాలు తేల్చిన తర్వాతే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.



నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ అయ్యారు. కేంద్ర మంత్రితో సమావేశంలో ముఖ్యమంత్రి గారు

ప్రస్తావించిన అంశాలివే..
"కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (KRMB) పక్షపాతంగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్‌కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసింది. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉంది. కాబట్టి న్యాయంగా కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణకే కేటాయించాలి.

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ తీవ్రంగా నష్టపోతోంది. ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కే-టాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకు పోయింది. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలి. అందుకోసం కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలి. అవసరమైతే టెలీమెట్రీ యంత్రాలకు అయ్యే ఖర్చు భరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారు. కానీ ఇదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారు. అలాగే సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు కూడా అనుమతులు ఇవ్వలేదు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (CWC), సాంకేతిక సలహా మండలి (TAC) నుంచి అవసర-మైన అనుమతులు వెంటనే ఇప్పించాలి.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకానికి కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమా-న్య బోర్డు (GRMB), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతులు పొందలేదు. దీనిని నిలిపివేయాలి.

గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలను తేల్చాలి. గోదావరిపై తెలంగాణ తలపెట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ సహా చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలి.

గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు వెంటనే మంజూరు చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో రాష్ట్రం నష్టపోయే పరిస్థితి ఉంది. గతంలో కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలం-గాణకు నష్టం చేశారు.

ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు-పై ఎటువంటి చర్చ జరగలేదు.

పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూ-షన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలి.

సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్స-రాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలి.

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభు-త్వం భావిస్తోంది. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రమే అనుమతులు ఇప్పిం-చాలి" అని ముఖ్యమంత్రి గారు కేంద్ర జల్‌శక్తి మంత్రికి వివరించారు.

సమావేశం అనంతరం ముఖ్యమంత్రి గారు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నీటి ప్రయోజనాలు కా-పాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్రానికి స్పష్టం చేసినట్టు పునరుద్ఘాటించారు.

ఈ సమావేశంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ

ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు (ATC) గా ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్స్ (ITI)

రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్స్ (ITI) ను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు (ATC) గా తీర్చిదిద్దుతున్న పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆరా తీశారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడేషన్ పనులపై ముఖ్యమంత్రి కార్మిక శాఖ ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో సమీక్షించారు.

ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న ఏటీసీలు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తప్పనిసరిగా ఒకటి ఉండేలా చూడాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలని చేయాలని, ఐటీఐలు లేని కేంద్రాల్లో కొత్తగా ఏటీసీలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏటీసీల్లో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను అధికారులు వివరించగా, సిబ్బంది నియామకాలపై ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులను వెంటనే అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

అలాగే గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ విషయంలో పూర్తి స్థాయి అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని చెప్పారు.

గనుల శాఖపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ICCC)లో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎం గారికి వివరించారు.



ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు, పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టే సంస్థలకు అవసరమైన ఇసుకను తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (TGMDC) నుంచే సరఫరా చేసేలా చూడాలన్నారు.

సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే వినియోగదారులు అక్రమంగా సరఫరా చేసే వారిపై ఆధారపడరని అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నఖనిజాల మైనర్ బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనీల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ మామునూరు విమానాశ్రయానికి అనుమతి



వరంగల్ మామునూరు విమానాశ్రయానికి అనుమతి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ప్రజల తరఫున ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కె. రామ్మోహన్ నాయుడు గారికి అలాగే ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కు ముఖ్యమంత్రి గారు ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రపంచంలో ఎవరికి ఏ వైద్య సహాయం కావాలన్నా అందించే స్థాయికి తెలంగాణ

ప్రపంచంలో ఎవరికి ఏ వైద్య సహాయం కావాలన్నా అందించే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకోవాలన్న దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్న వారికైనా అవసరమైన వైద్య సహకారం అందించడానికి వీలుగా సమగ్ర హెల్త్ టూరిజం



పాలసీని తీసుకురానున్నట్టు తెలిపారు.

పద్మ విభూషణ్ అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఏఐజీ హాస్పిటల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డి ని సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

"అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అన్ని రకాల సౌకర్యాలతో విమానాశ్రయానికి సమీపంలో వెయ్యి ఎకరాల్లో హెల్త్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించాం. ఆ క్యాంపస్‌లో అన్ని రకాల స్పెషలైజేషన్స్, వైద్య సేవలు అందించడానికి ఆయా సంస్థలను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.

ఫార్మా రంగంలో ప్రపంచంలోనే 35 శాతం బల్క్ డ్రగ్ తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతోంది. కోవిడ్ విపత్తు సమయంలో ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా వ్యాక్సిన్ తెలంగాణ నుంచి సరఫరా అయింది. ఎవరికి ఏ వైద్య సహాయం కావాలన్నా తెలంగాణ రాష్ట్రం ఆ స్థాయికి రావాలి. ఆ లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తీసు-

కురాబోయే పాలసీ రూపకల్పనలో డాక్టర్ నాగేశ్వరరెడ్డి సహకారం కావాలి.

రాష్ట్రంలో ఉండే ప్రతి పౌరుడికి డేటా ప్రైవసీతో కూడిన డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. తద్వారా ఒక వ్యక్తి హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు ఆ వ్యక్తి అంతకుముందు ఎలాంటి వైద్యం తీసుకున్నాడు. ఎలాంటి చికిత్సలు జరిగాయి. ఎలాంటి మందులు వాడారన్న సమగ్రమైన సమాచారాన్ని డిజిటిల్ హెల్త్ కార్డులో నమోదవుతుంది.

ఒకప్పుడు వైద్య చికిత్స కోసం విదేశాలకు వెళ్లేవారు. ఇప్పుడు హైదరాబాద్‌కు వస్తున్నారు. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే వారి కోసం హైదరాబాద్‌కు నేరుగా విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. అలా వచ్చే వారి కోసం విడిగా కౌంటర్లు పెట్టి వారికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని అనుకున్నాం.

పేదలకు ఉచిత వైద్యం అందించాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షలకు పెంచాం. గడిచిన ఒక్క ఏడాది కాలంలోనే నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ కింద 900 కోట్ల రూపాయలు అందించాం.

నాలుగు దశాబ్దాలకు పైగా డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గారు ఇక్కడి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వారు దీన్ని బాధ్యత అనుకున్నందునే ఇంత గొప్ప గౌరవం దక్కింది. వారికి భారతరత్న రావడానికి ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుంది" అని చెప్పారు.

ఈ సన్మాన కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, శాసనసభ్యులు గడ్డం వివేక్, డాక్టర్ పీఎస్ రెడ్డి, డాక్టర్ విష్ణు రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం వంతు



రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలన్నారు. దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని కోరారు.

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్- 2025 ప్రదర్శనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్ గారు, అబ్దుల్ కలాం గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి గారు కీలక అంశాలను ప్రస్తావించారు..

"తెలంగాణ రాష్ట్రం.. ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్‌డీఓ, మిథాని, హెచ్ఏఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి.

దేశ రక్షణ రంగానికి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఈ రెండు నగరాల మధ్య "హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్"ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనూ కోరాం.

"హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్" ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది.

హైదరాబాద్- బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ గారి సహకారం, మద్దతు ఎంతో అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వంగా మేము ప్రయత్నిస్తాం.

దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైనే ఉంది. ఐటీ నిపుణులతో పాటు సంప్రదాయ కోర్సులు చదివే ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది. యువతను ఆ దిశగా ప్రోత్సహించేందుకు సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాం.

లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తి నింపడంలో ఇలాంటి ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయి" అని ముఖ్యమంత్రి తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ అభ్యర్థన

తెలంగాణలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో సమావేశమై వివిధ ప్రాజెక్టులపై నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

2001 లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాల నిర్మాణం తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఆనాటి ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి ప్రభుత్వం ఎమ్మార్ సంస్థకు సంబంధిం-

చిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో అయిదుగురు కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.

ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన తాజా చర్చల సందర్భంగా ఈ వివరాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రి గారికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015 లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి గారు అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్ నేతృత్వంలో భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి తో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్

“రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగాణ
అన్నప్పుడు మొదట్లో కొందరు
జరుగుతున్న పరిణామాలతో
కరిస్తున్నారు. ప్రపంచమంతా
రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్..
త్రి ఎ.రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం
హైదరాబాద్ మాదాపూర్‌లో హె-
సెంటర్ (HCL Tech's Global
ఖ్యమంత్రి ఐటీ, పరిశ్రమల శాఖ
కలిసి ప్రారంభించారు. ఈ సంద-
డుతూ.. "ప్రస్తుతం హైదరాబాద్,
అభివృద్ధి చెందుతున్న నగరంగా,
హైదరాబాద్ పోటీ.. ముంబై,
నగరాలతో కాదని, ప్రపంచ స్థాయి




రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్..
సందేహాలు వ్యక్తం చేశారు.
ఇప్పుడు అందరూ అంగీ-
ఒప్పుకుంటోంది. తెలంగాణ
ఇక ఆగదు” అని ముఖ్యమం-
చేశారు.
చ్‌సీఎల్ టెక్స్ గ్లోబల్ డెలివరీ
Delivery Center)ను ము-
మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో
ర్భంగా ముఖ్యమంత్రి మాట్లా-
తెలంగాణ దేశంలోనే వేగంగా
రాష్ట్రంగా మారిందని చెప్పారు.
ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు
నగరాలతో తమ పోటీ అని

అన్నప్పుడు అదో పెద్ద కలగా అభివర్ణించారు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్న తీరు నంబర్ 1 గా నిలిచినప్పుడు, రాష్ట్రాన్ని డేటా సెంటర్ల హబ్‌గా, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, స్కిల్ డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణను మార్గదర్శిగా మార్చినప్పుడు ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. ఇక హైదరాబాద్ రైజింగ్, తెలంగాణ రైజింగ్ ఆగదు.

బహుళజాతి కంపెనీలతో ప్రతి రోజూ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం లేదా పెద్ద పెద్ద సంస్థలు Hyderabad కు రావడం లేదా గతేడాది కుదుర్చుకున్న ఎంఓయూల మేరకు సరికొత్త సౌకర్యాలతో సిద్ధమైన కేఆర్‌సీ సెంటర్ (HCL Tech KRC Campus ) ను ప్రారంభించడం గర్వకారణంగా ఉంది.

కేవలం ఏడాది కాలంలోనే Telangana అంతర్జాతీయ, దేశీయ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ముందుగా అందిపుచ్చుకున్నాం. పైగా రాష్ట్రంలో తక్కువ ద్రవ్యోల్బణాన్ని కాపాడుకున్నాం.

తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన రాష్ట్రంగా మార్చుతామని చెప్పినప్పుడు కొందరు సాధ్యం కాదన్నారు. కేవలం దావోస్ లో జరిపిన రెండు వ్యాపార పర్యటనల్లో 40 వేల కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు, 1.78 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం.

ప్రపంచంలోనే అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ సంస్థల్లో ఒకటైన ఆమ్‌జెన్ (Amgen) ను హైదరాబాద్‌కు ఆహ్వానించాం. ప్రపంచంలోనే అత్తుత్తమ జీవ వైవిధ్య సదస్సుల్లో ఒకటైన బయో ఏషియా 2025 ( Bio Asia 2025)ను విజయవంతంగా నిర్వహించాం. ఇప్పుడు హెచ్‌సీఎల్ క్యాంపస్‌ను ప్రారంభిస్తున్నాం. 60 దేశాల్లో డిజిటల్, ఇంజనీరింగ్, క్లౌడ్, AI రంగాల్లో 2.2 లక్షల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ దేశ గౌరవాన్ని పెంచింది.

2007 లో హైదరాబాద్‌లో తొలిసారి ప్రారంభమైనప్పటి నుంచి అభివృద్ధి సాధిస్తూ ప్రస్తుతం 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 వేల మంది ఉద్యోగులతో ప్రపంచస్థాయి సరికొత్త సదుపాయాలతో హైదరాబాద్ హెచ్‌ఎసీఎల్ (HCL Tech) అద్భుతమైన విజయాలను సాధించబోతోంది" అని వివరించారు.

ఈ కార్యక్రమంలో HCL సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ సి. విజయ్ కుమార్, సీవీపీ, డిజిటల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ

హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తేవడానికి ఉద్దేశించిన మెట్రో రైల్ ఫేజ్-IIకు అనుమతించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు.

* హైదరాబాద్ నగరంలో ఫేజ్-II కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన 5 కారిడార్లను ప్రతిపాదించామని వివరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి ముఖ్యమంత్రి గారు నరేంద్ర మోదీ గారిని వారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.
* రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి గారిని కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ

భాగం పూర్తయితే ఆర్‌ఆర్‌ఆ-
ర్‌ను పూర్తిగా సద్వినియోగం
చేసుకోగలమన్నారు. దక్షిణ
భాగం భూ సేకరణకు అయ్యే
వ్యయంలో 50 శాతం భరిం-
చేందుకు తాము సిద్ధంగా
ఉన్నామని ప్రధానమంత్రి గారికి
తెలిపారు.



* ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంత-
రంగా రీజినల్ రింగ్ రైలు ప్రా-
జెక్టు ప్రతిపాదన ఉందని వి-
వరించారు. ఈ రీజినల్ రింగ్
రైలు పూర్తయితే తెలంగాణతో
పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు
మార్గాలతో అనుసంధానత
(కనెక్టవిటీ) సులభమవుతుం-
దని, రీజినల్ రింగ్ రైలుకు
అనుమతి ఇవ్వాలని కోరారు.

* తెలంగాణకు వస్తువుల
ఎగుమతులు, దిగుమతు-
లు సులువుగా చేసేందుకు
రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని సమాంతరంగా రైలు మార్గం మంజూరు కోరారు.

* తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందచాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

* రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని, సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు.

* సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరారు.

# బ్రహ్మఖండం



**డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ**

వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.


-ఎడిటర్

19. వ. అధ్యాయం

లక్ష్మణ తీర్థ ప్రశంస.

రామ తీర్థంలో స్నానం చేసాక లక్ష్మణ తీర్థానికి వెళ్ళాలి.ఈ తీర్థాన్ని సేవిస్తే పునర్జన్మ ఉండదు. ముక్తి లభిస్తుంది. గుణవంతుడైన కుమారుడు జన్మిస్తాడు. లక్ష్మణుడు ప్రతిష్ఠించిన లక్ష్మణేశ్వరుని అర్చించిన వారికి దరిద్రంపోయి, సంసారబంధాలనుండి విముక్తిలభిస్తుంది." పూర్వం బలరాముడు లక్ష్మణేశ్వరుని అర్చించి, బ్రహ్మహత్యాదోషం నుండి ఏ విధంగా విముక్తి పొందాడో వివరిస్తాను శ్రద్ధగా వినండి" అని సూతుడు శౌనకాది మహర్షులకు ఈ విధంగా చెప్పాడు.

మహాభారత యుద్ధం సమయంలో ఎవరి పక్షం వహిస్తే, ఎవరికి కోపం వస్తుందో అని బలరాముడు, తీర్థ యాత్రలకు బయలుదేరాడు. ప్రభాస తీర్థం, సరస్వతీనది, బిందు తీర్థం, బ్రహ్మ తీర్థం, గంగ, యమునే, సింధు, శతద్రు, సుదర్శనం దర్శించుకొని, యథావిధిగా స్నానాదులు, పిండ ప్రదానాలు సమమర్పించుకొని, నైమి శారణ్యం చేరుకున్నాడు.




బలరాముని చూసి, మహర్షులు అందరు వచ్చి, ఆయనకు స్వాగతం పలికి , కందమూలాలు సమర్పించి, ఉచితాసనంపై కూర్చో పెట్టారు. సూతగద్దెపై కూర్చున్న సూతుడు బలరాముని చూసి లేవ లేదు, నమస్కరించ లేదు. బలరాముడు సూతుడు అవమానించినట్లు భావించి, కోపంతో అతని చేతిలో ఉన్న ముసలంతో కొట్టాడు." బలరామా! సూతునికి బ్రహ్మాసనాన్ని మేమే ఇచ్చాం. అక్షయమైన ఆయుష్ ఇచ్చాము. ఈ రోజు నీవు బ్రహ్మహత్య చేసావు. ప్రాయశ్చిత్తం చేసుకో. " అని మునీశ్వరులు ఆదేశించారు. " మహర్షులారా! మీరు వరం ఇచ్చినట్లుగా ఇతని శరీరం నుండి. దీర్ఘాయువు, సర్వజ్ఞుడు అయిన కుమారుడు జన్మించి , మీకు పురాణం చెబుతాడు.

నేను చేసిన పాపానికి ఏవిధంగా ప్రాయశ్చిత్తం చేసుకోవాలో చెప్పండి " అని బలరాముడుప్రార్థించాడు.

" బలరామా! ఇల్వుని కుమారుడైన బల్వుడు అను రాక్షసుడు ఉన్నాడు . . అతడు మా యాగాలను భగ్నం చేస్తున్నాడు . అతన్ని ఇప్పుడు సంహరించు. దాని వలన నీవు మమ్ములను సేవించినట్లు అవుతుంది. ఒక సంవత్సరం అన్ని తీర్థాలలో స్నానం చేయి. బ్రహ్మహత్యా పాపం శాంతిస్తుంది" అని మహర్షులు చెప్పారు.

మహర్షులు యజ్ఞం ప్రారంభించారు. రాక్షసులు  రక్త వర్షాన్ని కురిపించారు. పెద్ద సుడిగాలి, హోరున వర్షాన్ని బల్వుడు కురిపించాడు. బలరాముడు నాగలితో వాడిని లాగి, రోకలితో కొట్టి చంపాడు. బల్వుడు నేలపై పడిపోయాడు. మహర్షులు ఆనందంతో బలరాముని అభిషేకించి, వైజయంతి మాలను ఇచ్చారు.బలరాముడు మునీశ్వరుల ఆజ్ఞతీసుకొని తీర్థ యాత్రలకు బయలు దేరాడు. ఒక సంవత్సరంలో తీర్థయాత్ర పూర్తి చేసుకొని తన నగరానికి బయలు దేరాడు. బ్రహ్మహత్య బలరాముని వెంటాడుతూనే ఉంది. " బలరామా! నీ తీర్థ యాత్రల వలన బ్రహ్మహత్యా దోషం పూర్తిగా పోలేదు." అని ఆకాశ వాణి చెప్పింది. బలరాముడు ఆశ్చర్యపోయి. నైమశారణ్యం వెళ్ళి జరిగినదంతా చెప్పాడు. రాజా! గంధమాదన పర్వతం దగ్గర రామసేతువు ఉంది, అక్కడ లక్ష్మణ తీర్థం ఉంది. అక్కడ లక్ష్మణుడు ప్రతిష్ఠించిన లక్ష్మణేశ్వరం ఉంది. నీవు అక్కడకు వెళ్ళి, లక్ష్మణేశ్వరుని సేవించి, లక్ష్మణ తీర్థంలో స్నానం చేయి, మిగిలిన బ్రహ్మహత్యా దోషం పోతుంది" అని మహర్షులు చెప్పారు.ఈ తీర్థం పుణ్యమైనది, పవిత్రమైనది, పాపాలను నశింప చేస్తుంది. ముక్తిని పొందుతారు.

స్కాంద పురాణంలోని బ్రహ్మ ఖండంలో సేతు మహాత్మ్యంలో "లక్ష్మణ తీర్థ ప్రశంస" అను పంతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

# జ్యోతిర్లింగ యాత్ర



పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు

డా॥కె.రామానందం

పదకొండవది (11) శ్రీ రామేశ్వర దివ్య జ్యోతిర్లింగం


**సుతామ్రపర్ణీ జలరాశి యోగే `నిబద్ధ్య సేతుం విశిషైరసంఖ్యై।**
**శ్రీరామచంద్రేణ సమర్చితం `రామేశ్వరాఖ్యం నియతం నమామి॥**



త్తమమైన తామ్రపర్ణీ మహానది సముద్రమున కలియు చోట అనేక బాణములతో సేతువు నిర్మించిన శ్రీరామచంద్రుని చేత ప్రతిష్ఠింపబడి పూజింపబడినటువంటి రామేశ్వరునికి నిత్యము నమస్కరిస్తున్నాను.

'రామ', 'ఈశ్వర' దివ్యనామ సంగమమైన రామేశ్వరం ఓ గొప్ప శైవ, వైష్ణవ క్షేత్రం. కేదారనాథ్, వారణాసి, సోమనాథ్‌లా ఇదొక శైవ క్షేత్రం. వింధ్య పర్వతాలకు దక్షిణం వైపు నున్న రెండు జ్యోతిర్లింగాలలో రామేశ్వరం ఒకటి. మరొకటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం. నాలుగు ధామాలలో మొదటి ధామంగా ప్రసిద్ధికెక్కిన రామేశ్వర క్షేత్ర వైభవాన్ని స్కంథ, శివ, మత్స్య, కూర్మ, పద్మ పురాణాలలో ఈ క్షేత్రాన్ని ప్రస్తావించబడినది.

స్థల పురాణం: రావణ సంహారం తర్వాత పుష్పక విమానంలో తన వారందరితో తిరుగు ప్రయాణమైన శ్రీరామ చంద్రమూర్తి వారధిని దాటి గంధ మాదనం అనే పర్వత ప్రాంతానికి చేరుకున్నాడు. అప్పుడు శ్రీరాముని దర్శించిన సప్తర్షులు, పులస్త్యబ్రహ్మ మనుమడైన రావణాసురుని సంహరించడం వలన రామునికి బ్రహ్మ హత్యా దోషం చుట్టుకుందని, ఆ దోష పరిహారం కోసం ప్రాయశ్చిత్త కర్మ చేసి, శివలింగ ప్రతిష్ఠ చేయవలసిందంటూ సూచించారు. అప్పుడు ఆంజనేయుని దగ్గరగా పిలిచిన శ్రీరాముడు వెంటనే కైలాసానికి వెళ్ళి, పరమేశ్వరుని అనుమతితో శివలింగాన్ని తీసుకురమ్మని పంపాడు. రామాజ్ఞతో వెంటనే కైలాసానికి చేరుకున్న ఆంజనేయునికి ఒక పట్టాన పరమే-



శ్వర దర్శనం లభించలేదు. ఏం చేయాలో తెలియని హనుమ ఒకచోట కూర్చుని పరమేశ్వరుని ధ్యానిస్తూ తపస్సు చేయసాగాడు. ఇది ఇలా ఉండగా ప్రాయశ్చిత్త కర్మ పూజను మొదలు పెట్టిన శ్రీరామునికి ఎంతసేపటికి ఆంజనేయుని జాడ కనిపించక పోవడంతో ఏం చేయాలో తెలియడం లేదు. శివలింగ ప్రతిష్ట చేయడానికి సప్తర్షులు నిర్ణయించిన ముహూర్తం దగ్గర పడుతోంది. ముహూర్త సమయం దాటి పోతుందేమోనని ఆదుర్దా పడుతున్నవేళ, సీతమ్మ వారు వెంటనే అక్కడున్న ఇసుకతో ఓ శివ లింగాన్ని తయారు చేసి రాముల వారి చేతిలో పెట్టింది. ఎంత నిరీక్షించినా హనుమంతుని రాక తెలియనందు వల్ల, వేరే మార్గం కనిపించకపోవడంతో శ్రీరాముడు, మహర్షులు నిర్ణయించిన ముహూర్తానికే ఆ సైకిత లింగం ప్రతిష్ట చేశాడు.

కైలాసంలో ఆంజనేయుడు శివుని మెప్పించి, స్వయంగా శివ పరమాత్మ నుంచి ఆత్మలింగాన్ని అందుకుని అత్యంత వేగముతో శ్రీరాముని చెంతకు చేరుకున్నాడు. అయితే అప్పటికే లింగ ప్రతిష్ట జరిగిపోయింది. ఇది చూసిన హనుమకు ఉక్రోషం తన్నుకొచ్చింది. శాంతించని హనుమకు శ్రీరాముడు ఒక సలహా సూచించాడు. ప్రతిష్టించిన ఇసుక లింగాన్ని పీకి అవతలపెడితే దాని స్థానంలో శివుడిచ్చిన ఆత్మలింగాన్ని ప్రతిష్ట చేద్దామన్నాడు. రాముని మాటలకు సమాధాన పడిన ఆంజనేయుడు, ఆ సైకత లింగాన్ని పెకిలించడానికి శతవిధాలుగా ప్రయత్నించాడు. కానీ ఫలితం శూన్యం.

ఆంజనేయుడు పశ్చాత్తా చిత్తుడయ్యాడు. కాసేపు తనను పట్టి పీడిరచిన అహంకారపు బంధనము నుండి విముక్తుడైనాడు. తనను మన్నించవలసిందంటూ శ్రీరామచంద్రుని వేడుకున్నాడు. అప్పుడు శ్రీరాముడు ఆంజనేయుడు తెచ్చిన ఆత్మలింగాన్ని అంతకుముందు తను ప్రతిష్టించిన సైకతలింగం ప్రక్కనే ప్రతిష్టించి ముందుగా ఆంజనేయుడు తెచ్చిన ఆత్మలింగానికే పూజాధికాలు జరుగుతాయని వరమిచ్చాడు. పుష్పాలంకృతుడైన స్వామి వారిని దర్శించుకున్న భక్తుల హృదయాలు ఆనంద పారవశ్యంలో మునిగి పోతుంటాయి.

**విశాలమైన ఆలయ ప్రాంగణం:** రామేశ్వరనాథ ఆలయ సముదాయంలో తొలి నిర్మాణం స్వామి గర్భగుడి. దీనిని లంకకి చెందిన వన రాజశేఖరుడు నిర్మించాడు. 1173 వ సం॥లో ఇచ్చట లింగానికి చక్కని ఆలయం నిర్మాణమైనట్లు తెలుస్తుంది. అంతకు ముందు ఒక చిన్న కుటీరంలో ఈ లింగానికి ఒక సన్యాసి భక్తి శ్రద్ధలతో పూజలు గావించేవాడట. కాలక్రమాన ఆలయ సముదాయంలోని కొన్ని మందిరాలను

1414 సం॥లో ఉదయన్ సేతుపతి అనే రామనాడు ప్రభువు నిర్మించాడు. ఆలయ తూర్పు గోపురాన్ని 1649 లో దళవాయి సేతుపతి నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ రాజ గోపురం ఎత్తు 126 అడుగులు. తదుపరి కాలంలో అనగా 15వ శతాబ్దం నుంచి 18వ శతాబ్దం వరకు ఈ ఆలయ అభివృద్ధిలో రామనాడు పాలకులైన సేతుపతులు ప్రముఖ పాత్ర వహించారు. స్వామివారు గర్భాలయం చుట్టు మూడు ప్రాకారాలున్నాయి. మొదటి ప్రాకారంలో సూర్యుడు, ఉష, ప్రత్యూషలు, సహస్ర లింగాలు, నాయన్మారులు, ఉత్సవ విగ్రహాలను తిలకించవచ్చును. ప్రాకారానికి నలు దిశలా అనేక దేవతామూర్తులు కొలువై ఉన్నారు. ఇంకా ఈ ప్రాకారంలో శ్రీరామ లింగేశ్వరుని సేవలో ధన్యులైన అనేక రాజుల విగ్రహాలు, భక్తుల విగ్రహాలు కనువిందు చేస్తాయి. రెండవ ప్రాకారంలో వల్లభ గణపతి కొలువైయున్నాడు. మూడవ ప్రాకారంలో అడుగుపెట్టిన వెంటనే శ్రీరాముడు శ్రీరామలింగ ప్రతిష్ట చేస్తున్న దృశ్యం మనలను తన్మయత్వానికి గురిచేస్తుంది. సుమారు 4000 అడుగులు పొడవున్న మూడవ ప్రాకారం అద్భుతమైన శిల్పాలతో, సప్తవర్ణ చిత్రాలతో అలరాలుచున్నది. ఈ ప్రాకార ఈశాన్య మూల నటరాజస్వామి ఉప మందిరం ఉంది.

రామనాథ స్వామి సుందర మందిరం: తూర్పు ముఖంగా తీరి ఉన్న రామనాథ స్వామి వారు లింగ రూపంలో చూడవచ్చిన భక్తులకు తన కరుణాకటాక్ష వీక్షణాలను ప్రసరిస్తూ కానవస్తారు. ఈ గర్భగుడికి ఉత్తరం వైపున ఉన్న చిన్న మందిరంలో హనుమంతుడు తీసుకొని వచ్చిన లింగాన్ని ప్రతిష్ట చేశారు. ఈ మహిత లింగానికే తొలిపూజ నిర్వహించబడడం గమనార్హం.

స్పటిక లింగ దర్శనం: ఈ ఆలయానికి ఒక ప్రత్యేక విశేషం ఉంది. తెల్లవారుజామున 4:30 నుండి 5:30 గ॥ల వరకు స్పటిక లింగమునకు అభిషేకం తిలకించవచ్చును. భక్తులు ఈ విశేష పూజను తిలకించుటకు ఉదయమే వచ్చి 'క్యూ' లో ఉండి తమ వంతు వచ్చినప్పుడు స్వామివారి అభిషేకాన్ని తిలకించి ఆయన అనుగ్రహాన్ని సంపాదించుకుంటారు.

తీర్థ రాజం: ఈ క్షేత్రం పావన తీర్థమయం. ఇక్కడ ఎన్నో తీర్థాలు మనకు గోచారమవుతాయి. చిన్న పెద్ద తటాకాలుగా, బావులుగా గోచరించే ఈ తీర్థాలలో స్వామి దర్శనం చేసుకుంటుంటారు. ఈ తీర్థ స్నానం చేయడానికి టికెట్లు ఇస్తుంటారు. వారు చెప్పిన విధంగా తీర్థ స్నానం చేయాలి. ఆ తీర్థ స్నానాలు చేస్తున్నప్పుడు ఆలయ సేవకులు వాటి మహాత్యం వివరిస్తారు. దేవాలయ ప్రాంగణంలో 23 తీర్థాల స్నానములు ఆచరించిన వారికి సర్వపాపహరమని, సకల పుణ్య ప్రదమని, వ్యాధి నివాకరమని, ఆరోగ్య ప్రదాయకమని పెద్దలు చెబుతారు. భక్తులు తీర్థ స్నానాలు పూర్తి చేసుకున్న పిదపనే రామనాథుని దర్శిస్తారు.

ఆలయంలో రామనాథ స్వామి ఆలయం వెనుక నిర్మితమైన సేతు మాధవ మందిరం మనోజ్ఞంగా భక్తులకు కాన వస్తుంది. ఇక్కడ మాధవ దేవుడు తెలుపు రంగులో రూపొందింపబడినందున 'శ్వేత మాధవుడు' గా భక్తులను అనుగ్రహిస్తున్నాడు. రామనాథ స్వామి వారి దేవరి పర్వతవర్ధని అమ్మవారిని దక్షిణ ప్రాకారంలోని ప్రవేశ మార్గం ద్వారా పరమపావని దర్శనం సంతృప్తిగా జరుగుతుంది. ఆమె కరుణామయి. భక్తులు కోరిన వరాలను సత్వరమే తీర్చి వారిని కష్టాలు కడలినుండి దాటించి ఒడ్డుకు చేర్చే దయాస్వరూపిణి ఈ బంగారు తల్లి.

ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ క్షేత్రంలో వార, పక్ష, మాస, సంవత్సర పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుతుంటారు. ప్రతి శుక్రవారం రాత్రి ఆలయ మండప ప్రాకారంలో పర్వత వర్ధిని అమ్మవారు ఊరేగింపుగా వస్తుంటారు. ఇక పక్షోత్సవంలో అమ్మవారి వలె శ్రీరామనాథస్వామివారు ప్రతి 15రోజులకొకసారి ప్రదోషకాలంలో మూడవ ప్రాకారంలో ఊరేగుతుంటారు. మాసోత్సవంలో అమ్మవారు అయ్యవారు కలిసి బంగారు వృషభ వాహనంపై ఊరేగుతారు. ఇక శివరాత్రి ఉత్సవాలు బ్రహ్మాండమైన

రీతిలో జరుగుతాయి.

ఇంతటి పుణ్యప్రదమైన దివ్య క్షేత్రాన్ని ప్రతి భారతీయుడు జీవితంలో ఒక పర్యాయమైన తప్పక దర్శించి తీరాలనే సదాశయంతోనే మన ఋషి పుంగవులు, అటు ఉత్తరప్రదేశ్‌లోని విశ్వనాథుడు వెలిసి ఉన్న పుణ్యక్షేత్రం కాశీతో, ఇటు దక్షిణ దేశంలో రామనాథుడు ప్రతిష్టుతుడైన రామేశ్వరానికి ఒక మహనీయ బంధాన్ని అనుబంధాన్ని కల్పించారు. కాశీ విశ్వేశ్వరుని సందర్శించిన భక్తులు అచ్చటి పావన గంగా జలాన్ని ఒక పాత్రలో నింపి తీసుకువచ్చి, ఇక్కడ రామేశ్వరంలోని సర్వేశ్వరుని శ్రద్ధతో అభిషేకింపజేస్తారు.

రామేశ్వరం పేరు ప్రశక్తి మనకు ఆదికావ్యమైన 'రామాయణం'లో అగుపిస్తుంది. మనదేశంలో విరాజిల్లుతున్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రశస్తమైనది రామేశ్వర జ్యోతిర్లింగం. ఈ ఆలయం ద్రావిడ వాస్తు శిల్ప చిత్ర నిర్మాణ కళా రంగాల ఉజ్వల వైభవానికి ఉత్తమ ప్రతీకగా విరాజిల్లుతున్నది.

రామేశ్వరం క్షేత్రానికి ఒక మైలు దూరంలో గంధ మాధవ పర్వతం ఉంది. ఇక్కడి నుంచే శ్రీరామ వానర సైన్యం లంకకు బయలుదేరిందట. రామేశ్వరానికి 5 మైళ్ళ దూరంలో కోదండ రాముని ఆలయం ఉంది. ఇక్కడ సీతారామ లక్ష్మణ విగ్రహాలతో పాటు విభీషణుని విగ్రహాన్ని కూడా భక్తులు దర్శిస్తారు. ఈ ఆలయానికి చెరువలో అగ్ని తీర్థం, రామతీర్థం, లక్ష్మణ తీర్థం వంటి తీర్థాలను చూడవచ్చు. రామేశ్వరం నుంచి 23 కి.మీ దూరంలో 'ధనుష్కోటి' ఉంది. సుందరమైన ధనస్సు ఆకారంలో తీరి ఉన్నందున 'ధనుష్కోటి' అని పిలుస్తారు. పకృతి రమణీయమైన రామేశ్వరం శోభాయమైన శంఖువు ఆకారంలో ఉంటుంది. ఈ పుణ్యక్షేత్రాన్ని చెన్నై నగరం నందు రైలులో కాని బస్సులో కాని చేరవచ్చు. విమానంలో ప్రయాణించదలచిన వారు మధురై విమానాశ్రయం చేరి, అక్కడ నుంచి 175 కి.మీ రోడ్డు ప్రయాణం చేసి రామేశ్వర క్షేత్రాన్ని జేరవచ్చు. ఇచ్చట అనేక సత్రములు, హోటళ్ళు మన బడ్జెట్‌కు తగిన వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.



మేష రాశి వారు చూడవలసిన జ్యోతిర్లింగం

మేషరాశి కుజునికి స్వగృహం. చరరాశి వారికి పదకొండవ రాశ్యధిపతి. శని బాధకుడు. గ్రహపీడ నివారణార్థం రామేశ్వర తీర్థయాత్ర చేస్తారు. "సుతామ్రపర్ణీ జలరాశి యోగే ` నిబధ్య సేతుం విశిషైరసంఖ్యైః శ్రీరామచంద్రేణ సమర్పితం ` రామేశ్వరాఖ్యం నియతం నమామి॥" అనే శ్లోకం రోజు చదువుకోవాలి. శ్రీరామచంద్రుడు శని బాధ నివారణార్థం రామేశ్వర లింగాన్ని స్థాపించాడని ప్రతీతి.

రామేశ్వర క్షేత్ర దర్శనం జీవిత కాలంలో మరిచిపోలేని ఓ మధురానుభూతి. ఒక్కసారి రామనాథ స్వామి వారిని దర్శించుకుంటే చాలు. జీవితంలో అప్పటివరకు పడిన కష్టనష్టాలన్నీ క్షణ మాత్రంలో మటుమాయమవుతాయన్నది నిజం.

రామేశ్వరం ఒక రమ్యమైన ద్వీపంలో విరాజిల్లుతున్నది. ఇచ్చట బంగాళాఖాతం, హిందూ మహాసముద్రాల సంగమ స్థలం. ఇచ్చట రామేశ్వర సేతు తీర్థాన్ని 'రత్నాకరం' అని, 'మహోదధి' అని పిలుస్తారు. దేశ భూభాగం నుంచి రామేశ్వర ద్వీపాన్ని విస్తృతమైన 'పాంబన్' కాలువ

## టీడబ్ల్యూజేఎఫ్ పాలకుల పక్షం కాదు..పాత్రికేయుల పక్షమే
### -రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి
### -కుత్బుల్లాపూర్ లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(-టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు.

బుధవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు,

ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు.

రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ..., తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని,

గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, డప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, కావలి మోహన్, శివకుమార్ గౌడ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

■

# జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాం - టీడబ్ల్యూజేఎఫ్

రాష్ట్రంలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఒకే ఒక్క జర్నలిస్టు యూనియన్ లో కొనసాగిన నియంత పోకడలను వ్యతిరేకిస్తూ 2006లో ఫెడరేషన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటాలకు జర్నలిస్టులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో నిర్వహించిన ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..జర్నలిస్టుల ప్రతి సమస్యపై నికరంగా పోరాడేది ఒక్క టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బలమైన జర్నలిస్టు సంఘంగా టీడబ్ల్యూజేఎఫ్ బలపడిందని, రాబోయే రోజుల్లో వివిధ యూనియన్ల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరుతారని అన్నారు. ఖమ్మంలో ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరటం హర్షనీయమని మామిడి సోమయ్య పేర్కొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య మాట్లాడుతూ..ఓ రెండు జర్నలిస్ట్ యూనియన్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు కొడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఆరోపించారు. నాయకులుగా లబ్ధి పొందుతూ.. జర్నలిస్టుల సమస్యలపై స్పందించకుండా... నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే టీడబ్ల్యూజేఎఫ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కొందరు నాటి, నేటి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలి ప్రభుత్వాల వద్ద సైంధవుల పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. యూనియన్ నిర్మాణపరమైన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇంత భారీగా తరలివచ్చి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఖమ్మంలో కదం తొక్కిన జర్నలిస్టులు

దాదాపు 300 మందికి పైగా జర్నలిస్టులు తరలివచ్చి సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. వివిధ జర్నలిస్టు యూనియన్ ల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ లో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు చేరారు. దీనికి ముందు ఖమ్మంలోని కాల్వొడ్డు జూబ్లీ క్లబ్ నుంచి రోటరీ నగర్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి పాత బస్టాండ్ సెంటర్ మీదుగా జడ్పీ సెంటర్ కు ర్యాలీ చేరుకుంది. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు నివాళి అర్పించారు. తిరిగి ప్రారంభమైన మోటార్ బైక్ ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రోటరీ నగర్ లోని సభాస్థలికి చేరుకుంది. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జాతీయ నాయకులు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు

బండి విజయ్ కుమార్, ఎడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ లో నూతనంగా చేరిన సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కూరాకుల గోపీ, జానీపాష, తాళ్ళూరి రమేష్, పెండ్ర అంజయ్య, రాంపుడి నాగేశ్వరరావు, కొమెర వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, సుభానీ, మాధవరావు, అయ్యప్ప తదితరులు ప్రసంగించారు

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ముడుంబై వేంకటాచార్యులు

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు --8వభాగం

అగస్త్యుడు బ్రహ్మాండ పురాణము లో సింహదుని చరిత్ర తెలియజేశాడు.సింహదుడు అనే రాక్షసుడు బ్రహ్మ గూర్చి సుమారు ఒక సంవత్సర కాలం గొప్ప తపస్సు చేసాడు.బ్రహ్మ సింహదుని తపస్సు కు మెచ్చి నీకేమి వరం కావాలో కోరుకోమన్నాడు.దానికి సింహదుడు దేవ,దానవ ,గంధర్వ ,యక్ష రాక్షస, పన్నగాదులు నావశములో ఉండాలి . వీరి వల్ల నాకుఏవిధమైన ప్రమాదము , భయము ఉండరాదు.అనికోరగా బ్రహ్మ అంగీకరించి అంతర్థానమైనాడు.సింహదుడు నన్ను ఎవరు ఏమీ చేయలేరు అనే వర గర్వంతో అందరినీ అనేక విధములుగా నానా బాధలు పెడుతూఆరాక్షసుడు పీడించ సాగాడు . దేవతలు సింహదుని ఏమీ చేయ లేక అందరినీ పెట్టే బాధలు చూసి సహించ లేక అంతా కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటాచలపతితో సింహదుడు అందరినీ పెట్టే బాధలు తొలగించి సాధు సజ్జనుల రక్షణ చేయ మని ప్రార్థించగా స్వామి వారి తో దేవ దాన వాదులు ఎవ్వరూ సింహదుని జయించ లేరు.అటువంటి వరం బ్రహ్మ వల్ల పొందడం జరిగింది. వీడిని సంహరించాలంటే కాళహస్తి క్షేత్రమున కు దగ్గరలో గల"తొడమాన్" దేశము నకు నా శిష్యుడు "చక్రవర్తి " రాజు అతడు సమర్థుడు ..అతడు సింహదుని జయించే శక్తి గలడు . గాన అతనిని కలవమని చెప్పారు. దేవతలు బ్రాహ్మణ వేషంలో "చక్రవర్తి "చెంతకు వెళ్ళి అతని తో సింహదుని అరాచకాలు అన్నీ తెలియ జేసి అతనిని మేము చంపలేము.స్వామి ప్రహ్లాదుని వంశం వారిని చంపనని అతని కి మాట ఇచ్చారుట.ఆకారణంగా సింహదుని నీవే సంహరించాలి. నీకు అన్ని విధాలా మా సహకారం ఉంటుంది.అని దేవతలు తెలియజేయగా వారికి అతిధి సత్కారములు జరిపి రెండు చేతులు జోడించి మీ అనుగ్రహం ఉంటే సింహదుని వధిస్తా నని మాట ఇవ్వడం తో వారు చక్రవర్తిని ఆశీర్వదించుట జరిగింది.చక్రవర్తి వేంకటేశ్వర స్వామి భక్తుడు గాన ఆయనకు పూజలు జరిపి ఆరాధించగా స్వామి చక్రవర్తి తో నీవు సింహధుని చంప గలవు .నా పంచా యుధములు నీకు సహకారం గా ఉంటాయి.నేను నీ వెనుకే నా స్వరూపం మార్చుకుని నీకు సహకారం గా ఉంటాను. విజయం నీదే అని ఆశీర్వదించారు.చక్రవర్తి యుద్ధం ప్రకటించగా సింహదుని సైన్యంలో పాటు అతని కి సహకారం గా ఖరుడు,కడారుడు,పింగాక్షుడు ,కద్రుకుడు వంటి మహావీరులూ ఉన్నారు .వీరి సైనిక బలం అంతా కలిసి "నూరు అక్షౌహిణీ"లు. ఒక అక్షౌహిణీ అంటే ఏనుగులు -21,870. రధాలు-21,870, గుర్రాలు -65,610(ఏనుగు లకు మూడు రెట్లు).కాల్ బలం-1,09,350 .(ఏనుగు లకు ఐదు రెట్లు)ఇటు వంటి "నూరు అక్షౌహిణీ "లు సైన్యం తో సింహధుడు యుద్ధానికి రాగా, నాకు పరమాత్మ



అండగా ఉన్నార నే ధైర్యంతో తనకు గల అతి తక్కువ సైనిక బలంతో చక్రవర్తి యుద్ధానికి దిగాడు.అయితే సింహాదు నకు తన సైన్యం తో సమానం గా శత్రు సైన్యం ఉన్నట్లు పరమాత్మ అను-గ్రహం వల్ల శత్రువులు అందరికీ భయంకరంగా కనిపిస్తోంది. పరమాత్మ ప్రత్యక్షం గా ఎవ్వరి-కీ కనిపించరు. కాని ఆయన పంచ ఆయుధాలు శత్రువులం దరితో పాటు సింహదుని కూడా సంహరించాయి.దేవతలంతా ఆనందం తో పూలవాన కురి-పించారు.చక్రవర్తి శ్రీవేంకటేశ్వర స్వామి చెంతకు చేరి సిహదుడు మీ సహకారం తో మరణించాడ-ని తెలియ జేయ గా వేంకటేశ్వర స్వామి "చక్రవర్తిని " ఏదైనా వరం కోరు కో ఇస్తా నన్నారు. చక్రవర్తి స్వామి కి నమస్కరిస్తూ సింహదునితో యుద్ధం చేసే సమయం లో నాకు మీరు శంఖ,చక్రాది ఆయుధములు ఇచ్చి సహకరించి నట్లు గా మిమ్ములను ఆరాధించే వా-రందరికీ మీ సహాయ, సహకార-ములు ఉంటాయని లోకంలో అందరికీ తెలియాలి గాన మీరు వేంకటేశ్వర స్వామి గా విగ్రహరూపంలో ఉంటూ ఆయుధాలు ధరించరాదని కోరాడు. చక్రవర్తి కోరిక మేరకు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆయుధాలు ధరించ కుండా విగ్రహ రూపంలో అలా నిలబడి దర్శనం ఇస్తున్నా-రు. ఈనాటి ప్రచార సాధనాలు ఆనాడు లేని కారణం గా కొంత కాలానికి వేంకటేశ్వర స్వామి శివ స్వరూపం అని కొందరు , విష్ణు స్వరూపం అని కొందరు, శక్తి స్వ-రూపిణి గా కొందరు, సుబ్రహ్మణ్య స్వామి స్వరూపం అని కొందరు ఇలా అనేక రూపాలలో ఆరాధించడం ప్రారంభించారు. .ఎవరి ఆరాధనా విధానం వారిది అన్న విధంగా కొనసాగుతోంది. ఇలాకొనసాగుతూ ఉండగా కొంత కాలానికి రామానుజులు తిరుపతి పరిసరాలకు రావడం జరిగింది . ఆసమయంలో కొందరు భక్తులు రామానుజుల వారిని కలసి వారితో శ్రీ . వేంకటేశ్వర స్వామి వారికి శంఖ,చక్రాది ఆయుధములు లేనందున వారు విష్ణుమూర్తి కాదని ఇతరు దేవతామూర్తులు గా భావించి స్వామి కి ఆరాధ-నాదులు జరుగుతున్న విషయం తెలియజేసి సరిదిద్దే చర్యలు చేపట్టమని శిష్యులు ప్రార్థించగా ఢ రామానుజు-లు తిరుమల తిరుపతి లో నున్న స్వామి కొండ లో కొంత భాగం సాలిగ్రామ కొండ గాన కాళ్ళతో తొక్కరాదని రామానుజుల వారు మోకాళ్ళ కు దిండ్లు కట్టుకు-ని మోకాళ్ళ తో నడచి ఆ కొండ ఎక్కి శ్రీ వేంకటేశ్వరుని దర్శించి వీరిని విష్ణు స్వరూపం కాదన్న వా-రందరితో శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షాత్తు విష్ణు స్వరూపుడు అని అనేక పురాణాల ఆధారాల-తో చూపడం జరిగింది . అయితే ఆధారాలు మేమూ చూపించ గలం అంటూ ఇతర సాంప్ర-దాయ పరులు అనేక విషయాలు తెలియ జేయగా మనం ఇలా తగవులాడు కోవడం సమంజ-సంగాలేదని అంతా కలిసి వారు భావిస్తున్న దేవతా స్వరూపాలు ఆయుధాలు స్వామి విగ్రహ-మున్న గదిలో ఉంచి తలుపులు మూసి మీ ఆయుధములు ఏవో మీరు ధరించ మని బయట నుండి మనం ప్రార్ధన చేద్దామని-,అంతా ఇక్కడే ఉండాలని ని-ర్ణయించుకున్నారు. అనుకున్న మాటప్రకారం అంతా అక్కడే ఉన్నారు .అయితే శ్రీ వేంకటే-శ్వర స్వామి రామానుజుల వారి ని లోపలికి రమ్మనమని పిలిచారు. ఆయన తన అసలు స్వరూపం ఆదిశేషుని గా మారి శ్రీ వేంకటే-శ్వర స్వామి చెంతకు ఆలయంలో నీరు బయటికి పోయే రంధ్రం గుండా లో పలికి చేరగా వారితో నేను నా ఆయుధాలు తొండమాన్ చక్రవర్తి కి ఇచ్చాను .శంఖ చక్రాలు నాకు నేను గా తీ-సుకోవడం సాంప్రదాయ పద్ధతి కాదు.ఈ సాంప్రదాయంలో మీరే .పెద్దలు గాన మీరు నాకు అం-దించమని కోరారు. రామా-నుజుల వారు స్వామి వారి కి శంఖ చక్రములు అందించి బయటకు వచ్చి అక్కడ ఉన్న వారందరి-తో కలసి ఉన్నారు .తెల్లవారిన తరువాత తలుపులు తీసి చూస్తే శంఖ చక్రాల తో శ్రీ వేంకటే-శ్వర స్వామి ప్రకాశిస్తూఉన్నారు గాన అంతా విష్ణు స్వరూపం గా భావించి ఆరాధించ సాగారు.

# సహజీవనం



కందాళం రజనీరాణి

మొబైల్ ఫోను రింగ్ అవుతోంది. సన్నగా విసుక్కుంది పద్మజ.

హ్యూమన్ రైట్స్ పి ఆర్ ఓ అయినప్పటి నుంచి కాల్స్ ఎక్కువైనాయి. అంతలో తన విసుగుకి తనే సిగ్గు పడింది.

ఎవరికి ఏ సమస్య వచ్చిందో పాపం అనుకుంటూ ఫోన్ తీసిన పద్మజకి స్నేహితురాలు శైలజ పేరు కనిపించడంతో ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది.

"హాయ్ శైలు ఎన్నాళ్ళకి ఎన్నాళ్ళకి ఫోన్ చేశావు. ఏమిటి విశేషాలు" అంది.

"నువ్వు ఈరోజు ఇంట్లో ఉంటావా?" అని అడిగింది శైలజ. శైలజ గొంతులో ఏదో బాధ వినిపించింది.

" ఉంటాను"

"నేను మూడు గంటలకు వస్తాను. నీతో అర్జెంటుగా మాట్లాడాలి. నాతో పాటు మన స్నేహితురాలు లాయర్ రమణిని కూడా తీసుకొస్తున్నాను".

"ఏమిటి అసలు సంగతి "

"వచ్చాక చెప్తాలే" అంటూ ఫోన్ కట్ చేసేసింది శైలజ. ప్రిన్సిపాల్ గా ఎంతో మందికి సలహాలు చెప్పి పరిష్కారం సూచించే శైలజకి తనతో అంత అర్జెంట్ పనేంటి అనుకుంటూ స్నేహితురాళ్ళు వచ్చే లోపల వేడివేడి అరటికాయ బజ్జీలు వేసి హాట్ ప్యాక్ లో సర్ది, ఫ్లాస్క్ నిండా కాఫీ పోసి రెడీగా ఉంది పద్మజ స్నేహితురాలు చెప్పబోయే విషయం ఏమిటో అన్న కుతూహలంతో.

........

కాలింగ్ బెల్ మోగటంతో తలుపు తీసి స్నేహితురాళ్ళని ఆప్యాయంగా ఆహ్వానించింది పద్మజ. సోఫాలో కూర్చున్న తర్వాత శైలజని నిశితంగా గమనించింది. గొంతులో వినిపించిన బాధ ముఖంలో కూడా కనిపించింది.

" ఏమైంది శైలు " అని అడిగింది.

శైలజ మౌనంగా ఒక ఫోటో తీసి వారి ముందు పెట్టింది. ఒక అబ్బాయి, అమ్మాయి చిన్న బాబుతో ఉన్న ఫోటో అది.

"అమ్మాయి మీ అమ్మాయి కదా పెళ్లి ఎప్పుడు అయింది? అల్లుడుగారు ఏం చేస్తున్నారు?" అని అడిగిన రమణి మాటలుకు అడ్డు వస్తో "ఆ అబ్బాయి నా అల్లుడు కాదు" అంది కొంచెం కోపంగా. ప్రశ్నార్థకంగా చూసింది పద్మజ.

"అవును నా అల్లుడు కాదు మా అమ్మాయి ఉంచుకున్నవాడు" అంది ఇంకా కటువుగా.

"నువ్వు ఏమి మాట్లాడుతున్నావో నీకు అర్థం అవుతోందా"

" వాడు దీనిని ఉంచుకున్నాడో ఇది వాడిని ఉంచుకుందో ఇద్దరూ కలిసే ఉంటున్నారు"

"ఓ లివ్ ఇన్ రిలేషన్షిప్ అన్నమాట. అదే సహజీవనం అన్నమాట" అంది రమణి. ఉలిక్కిపడింది పద్మజ.

"అదేమిటి నువ్వేలా ఒప్పుకున్నావు? అంది పద్మజ తను హ్యూమన్ రైట్స్ పి ఆర్ ఓ అని మర్చిపోతో.

"అది నా సలహా ఎక్కడ అడిగింది. ఇన్ఫర్మేషన్ ఇచ్చింది అంతే".

" నువ్వే పెళ్లి చేస్తానని అనక పోయావా"

" అందుకు అది ఒప్పుకుంటే కదా. కొన్ని రోజులు కలిసి ఉన్న తర్వాత, నచ్చితే ఒకవేళ అవసరం అనుకుంటే ,అప్పుడు చేసుకుంటాలే అని వెళ్ళిపోయింది. వెళ్లి రెండు సంవత్సరాలయింది".

"ఇప్పుడు అతనితో ఉండలేను అంటుంది. అంతే కదా" అంది రమణి జరిగిందేమిటో ఊహిస్తూ.

"ఇష్టపడే వెళ్ళింది కదా ఇంతలో ఏం జరిగింది" అడిగింది పద్మజ.

"అతని పద్ధతిలో తనకి నచ్చలేదుట. అందుకే వదిలేస్తానంటోంది."

" సహజీవనం అంటే ఏదో ఊహించుకొని ఆ మాయలో పడుతున్నారు నేటి యువతరం. పోనిలే.అంతా మన మంచికే. మంచి సంబంధం చూసి పెళ్లి చేయొచ్చు" అంది పద్మజ.

"అందుకు అది ఒప్పుకునేలా లేదు"

"నేటి యువతరం పెడదోవ పడు-

తున్నారు అనటానికి తార్కాణం సహజీవనం..సహజీవనం ముసుగులో జరిపే సంసారం. అది దాంపత్యం కాదు,శాశ్వతం కాదు" అంది పద్మజ.

"అవును,అసలు ఈ వింత బంధం ఎక్కడి నుంచి వచ్చింది. మన కాలంలో కనివిని ఎరుగని విడ్డూరం".

"ముంబై, ఢిల్లీ బెంగళూరు వంటి ప్రధాన భారతీయ మెట్రోలలో ఇది ప్రబలంగా ఉంది, ఇక్కడ జంటలు ఖర్చు సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, వివాహానికి ముందు ఈ సమయాన్ని ట్రయల్ పీరియడ్‌గా ఉపయోగించుకోవడానికి కలిసి జీవించడానికి ఇష్టపడుతున్నారు.అందుకు ఒంటరిగా జీవించటం ఒక కారణం. దీనికి కారణం ఎవరని ఆలోచిస్తే కేవలం యువతరాన్ని blame చేయటం సరికాదనిపిస్తోంది. ముఖ్యంగా మీ హ్యూమన్ రైట్స్ సంఘం యువత విచ్చలవిడి తనానికి కారణం అని నేనంటాను". అంది రమణి.

'ఏమిటి ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టు నా మీద పడ్డారు, వాళ్ళు చెడిపోవడానికి మేము ఎలా కారణం అవుతాము"

"ఎందుకు కారు. ప్రతిదానికి మానవ హక్కు అంటూ, ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు జీవించవచ్చు అంటూ వాదనలు చేసేది మీరే కదా. వాళ్ళకి సపోర్ట్ మీరే కదా" అంది శైలజ నిష్ఠూరంగా.

"మీరు అనుకుంటున్నట్లు తగిన కారణం లేకుండా మేము ఎవరిని సపోర్ట్ చేయము. ఇది మంచిది అని ఎప్పుడూ మేము ప్రోత్సహించలేదు" అంది పద్మజ బాధగా.

"మీరు ఒక్కరే కారణం అని నేను అనట్లేదు. ఈ సహజీవనం విధానం పెరగటానికి ఇంకా చాలా కారణాలు ఉన్నాయి. అందులో ముఖ్యమైన పాత్ర తల్లితండ్రులకు కూడా" అంది రమణి శైలజ వేపు చూస్తూ.

"అదేమిటి. ఏ తల్లిదండ్రులైన ఇటువంటి సంబంధం మంచిది అని పిల్లలకి నేర్పిస్తారా" కోపంగా అంది శైలజ.

"నేర్పిస్తారు అని నేను అనటం లేదు కానీ భార్యాభర్తల మధ్య జరిగే హక్కుల పోరాటం,కుంటుపడుతున్న కుటుంబ వ్యవస్థ జీవనం, విచ్ఛిన్నమవుతున్న వివాహ బంధం, విస్తరిస్తున్న విడాకుల పైనం వివాహం అంటే యువతలో భయం కలిగిస్తోంది. అందుకే వాళ్ళు సహజీవనానికి ఇష్టపడుతున్నారు".

"అంతేకాదు" మధ్యలో అడ్డుకుంటూ అంది పద్మజ, "తల్లిదండ్రులు పిల్లలకి ఇస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం, పాశ్చాత్తా నాగరికతపై వ్యామోహం,మత్తెక్కిస్తున్న మాధ్యమాల ప్రభావం, బాధ్యతలేని ఆనంద జీవితం పిల్లలు సహజీవనం వైపు ఆకర్షింపబడటానికి కారణాలని నా నమ్మకం".

" పుట్టిన పిల్లలు వాళ్ల భాద్యత కాదంటారా?" అసలు తన సమస్య ఏమిటో తెలుసుకోకుండా కారణాలు వెతుకుతున్న స్నేహితురాళ్ళని చూసి విసుగ్గా అంది శైలజ.

"అవును బాబు సంగతే మర్చిపోయాను. బాబుని ఇప్పుడు ఎం చేస్తారు" అని అడిగింది పద్మజ అసలు సమస్య విననందుకు నొచ్చుకుంటూ. ""

"బాబు బాధ్యత వాళ్ళిద్దరికీ వద్దంట. దాని గురించి కోర్టు మెట్లు ఎక్కారు. ఆడపిల్ల తల్లిదండ్రులను కాబట్టి మేమే బాబు బాధ్యతను తీసుకోవాలని అతని తల్లితండ్రులు వాదిస్తున్నారు ఈ వయసులో మేము చిన్నపిల్లల్ని ఎలా పెంచగలము.

ఈ విషయంలోనే మీ సలహా గురించి వచ్చాను."

"ఇదే సహజీవనంలో ఉన్న పెద్ద సమస్య. కామంతో కళ్ళు మూసుకుపోయి ప్రవర్తించటం , పిల్లలు ప్రశ్నార్ధకం అవుతారని ఆలోచించకపోవడం నేటి యువతరం చేస్తున్న మరో పెద్ద పొరపాటు".

"తమ పిల్లలని పెంచడం వరకే తల్లిదండ్రుల బాధ్యత. తమ ఇష్టానికి వ్యతిరేకంగా, పిల్లలు కన్న పిల్లలకి వారు బాధ్యులు కాదు. తల్లిదండ్రులకి తమ వృద్ధాప్యంలో స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంది. మేము తల్లిదండ్రుల పక్షాన support గా ఈ విషయంలో నిలబడతాము" అంది పద్మజ స్నేహితురాలికి ధైర్యం చెప్తో.

" చట్ట ప్రకారం సహజీవనం చెల్లుతుందా?"

"భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఉన్న ప్రాథమిక హక్కు దాని పౌరులందరికీ "జీవించే

హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ"కు హామీ ఇస్తుంది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే, సాంప్రదాయిక భారతీయ సమాజం దృష్టిలో ఈ సంబంధంలో జీవించడం అనైతికం కావచ్చు కానీ అది "చట్టవిరుద్ధం" కాదు. కానీ లివ్-ఇన్ రిలేషన్ షిప్ ద్వారా పుట్టిన పిల్లల స్థితిగతులను కొన్ని అంశాలపై తప్ప కోర్టు ఎప్పుడూ స్పష్టం చేయలేదు. బాలల హక్కుల పరిరక్షణ అనేది ప్రతి చట్టం యొక్క ప్రాథమిక ఎజెండాగా ఉన్నా ఇటువంటి పిల్లల స్థితిని నిర్ధారించాల్సిన అవసరం చాలా ముఖ్యమైనది.

లీగల్ గా చూస్తే వివాహ బంధంలో పుట్టిన పిల్లలు అయినా సహజీవనంలో పుట్టిన పిల్లలైనా వారి బాధ్యత వారి తల్లితండ్రులదే అవుతుంది. కాబట్టి బాబు బాధ్యత మీ అమ్మాయి, అల్లుడిదే అవుతుంది.మొదటి ఐదు సంవత్సరాలు తల్లి దగ్గర,ఆ తర్వాత, కొన్ని సంవత్సరాలు తండ్రి దగ్గర కొన్ని సంవత్సరాలు తల్లి దగ్గర ఉండవచ్చు".

"అందుకు వాళ్లు ఒప్పుకోకపోతే" అసహనంగా అడిగింది శైలజ.

"బాబు మేజర్ అయ్యేంతవరకు తన సంరక్షణ భారం ఇద్దరూ సమంగా పంచుకోవలసి వస్తుంది".

"బాబు అప్పుడు ఎక్కడ ఉంటాడు"

"బాలల సంరక్షణ సమితిలో చేర్పించ వచ్చు"

"అంటే తల్లిదండ్రుల ఉండి బాబు అ నా థ గా బతకాల?"

"అది వాడి ఖర్మ"

"అలా అని వదిలేయలేము కదా"

" మనం ఏం చేయగలం చెప్పు. తల్లితండ్రులు వాళ్ళ సుఖం సంతోషం స్వేచ్ఛ గురించి ఆలోచిస్తున్నారే కానీ పిల్లల గురించి ఆలోచించట్లేదు వారి భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు

వివాహితులకు జన్మించిన పిల్లలు సామాజిక, మానసిక వికాసంతో మంచి ఎదుగుదల చూపుతారు. అలాగే, సహజీవనం చేసే జంటలకు జన్మించిన వారి కంటే మెరుగైన అభివృద్ధిని కూడా వారు చూపుతారని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ విషయము నేటి యువత ఎప్పటికీ గ్రహిస్తారో"

"తల్లితండ్రులు చేసిన పాపానికి పిల్లలు బలి అవడం అన్యాయం" ఆవేశంగా అంది పద్మజ

"తల్లిదండ్రులకు భారమైన పిల్లల్ని దగ్గర తీసుకొని పెంచే పెద్ద మనసు ఉండాలి"

"బాబు బాధ్యత నాది" అంది పద్మజ. ఆశ్చర్యంగా చూశారు శైలజ, రమణి.

"అవును మా అమ్మాయికి పెళ్లి అయి 15 సంవత్సరాలైనా ఇంతవరకు పిల్లలు పుట్టలేదు. వాళ్లు ఇప్పుడు అమెరికాలో ఉన్నారు. వాళ్ళు బాబుని సొంత కొడుకుల పెంచుతారు. బాబుకి చట్టబద్ధంగా, సామాజికంగా భద్రతను కల్పిస్తారు"

"విషయం తెలిస్తే మీ అమ్మాయి అల్లుడు ఒప్పుకుంటారా?" "తప్పకుండా ఒప్పుకుంటారు. వాళ్ళిద్దరూ చాలా బ్రాడ్ మైండెడ్, సామాజిక స్పృహ ఉన్నవాళ్లు.నువ్వు ఇంకా ఆ విషయం గురించి ఆలోచించి వరీ అవ్వకు. మీ అమ్మాయితో మాట్లాడి ముందు బాబుని తెచ్చుకో. ఆ తర్వాత లీగల్ గా ఏం చేయాలో రమణి చూసుకుంటుంది. కానీ ఒక షరతు బాబు ఎవరి దగ్గర పెరుగుతున్నది మీ అమ్మాయికి తెలియకూడదు."

తన సమస్యకి పరిష్కారం చెప్పిన పద్మజకి ఎలా కృతజ్ఞతలు తెలియక కన్నుల్లో కన్నీరు సుడులు తిరుగుతుంటే చేతులెత్తి నమస్కరించింది శైలజ.

"శభాష్ పద్మజ" స్నేహితురాలు వేపు మెచ్చుకోలుగా చూసింది రమణి.

"బాబు లాగే సహజీవనంలో పుట్టిన పిల్లలు ఈ సమాజంలో పెరుగుతూనే ఉన్నారు. వారి భవిష్యత్తు ఏమవుతుందో తలుచుకుంటే భయం వేస్తోంది"

"దీనికి ఒక్కటే పరిష్కారం. సహజీవనం అనే అంటు రోగాన్ని నిర్మూలించడం"

"అది ఎలా సాధ్యం?"

"యువత సహజీవనం వల్ల వచ్చే అనర్థాల గురించి తెలుసుకోవాలి. సహజీవనంలో అనిస్చిత నిరంతరం అని, అనుక్షణం అనుమానం వెంటాడుతుంది అని , సమాజంలో గౌరవం ఉండదని, పిల్లలు ప్రశ్నార్థకం అవుతారు అనే విషయాలపై అవగాహన కలగాలి"

"అంతేకాదు కుటుంబ వ్యవస్థపై కూడా వాళ్ళకి పరిపూర్ణ విశ్వాసం

కలగాలి. సనాతన ధర్మాన్ని సంరక్షించాలి. తల్లితండ్రులు పిల్లలకి సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి. మానవతా విలువలతో పెంచాలి. వివాహ బంధం పతిష్టం కావాలి, ఆలూమగలు ఆదర్శ దాంపత్యం గడపాలి. వివాహం ఒక రక్షణ కవచం అనేది యువత తెలుసుకుంటే సహజీవనంలోకి వెళ్లరు. సహజీవనం చట్టపరంగా అంగీకారం కాదని చట్టం తేవాలి. అప్పుడే ఈ సహజీవనం అనే అంటురోగం నిర్మూలం అవుతుంది"

"చట్టపరంగా మనమేమి చేయలేము గాని సామాజికంగా మన బాధ్యత మన నిర్వర్తించవచ్చు. మనమే ఒక సంస్థ స్థాపించి కాలేజస్ లోనూ, కార్పొరేట్ సంస్థల్లోనూ, గ్రామ పంచాయితీల్లోనూ సహజీవనంపై అవగాహన సదస్సుల నిర్వహించి యువతలో మార్పు తేవడానికి ప్రయత్నించవచ్చు ఆలోచించండి" అంటూ పద్మజ స్నేహితురాళ్ళకి కాఫీ టిఫిన్ తేవటానికి లోపలికి నడిచింది. ఆమె వెళ్లిన వైపు అబ్బురంగా చూస్తూ ఉండి పోయారు శైలజ, రమణి.

# మధుర స్వప్నం

ఉషారాం

కౌసల్య సుప్రజా రామ అంటూ సుప్రభాతం వినవస్తోంది. ఎమ్మెస్ సుబ్బులక్ష్మి గారి గళం అతి మధురంగా వినపడి మెలకువ వచ్చింది వసుధకు. సమయం తెల్లవారుజామున 5 గంటలు కావస్తుంది. నెమ్మదిగా లేచి తన రెండు చేతులు చూసుకుని మనసులో దేవుడికి నమస్కారం చేసుకుని మంచం దిగింది. నాన్నగారు స్నానం చేసి వచ్చినట్టున్నారు.

అమ్మ వంటింట్లో ఏదో సర్దుతుంది. మొహం కడుక్కుని ఒకసారి పెరట్లోకి వెళ్ళింది. అప్పుడే విరుస్తున్న నిత్య మల్లెలు, నందివర్ధనాలు తనను పలకరిస్తున్నట్టు అనిపించింది. విరిసిన మల్లెపూల వాసన తన ముక్కుపుటాల-కు సోకి హాయిగా అనిపించింది. ఎక్కడో చిగురుటాకులు మేసి గండు కోయిల కుహు కుహు అంటూ పంచమ స్వరం ఆలపిస్తోంది. పరంధామయ్య గారికి తను పెద్ద కూతురు. తన తరువాత సుధీర్, చెల్లెలు మాధురి ముగ్గురు సంతానం. భార్య

జానకి. ఆయన ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగం చేసి పదవీ విరమణ చేశా రు. నాలుగు గదుల ఇల్లు, నెలనెలా వచ్చే పింఛను డబ్బులు, దొడ్లో ఉన్న స్థలంలో రెండు ఆవులు, రెండు గేదెలు నాలుగు దూడలు ఉన్నాయి. ఇం-కోపక్క దొండపాదు ఒకటి, బీర కాకర బెండ, ఆనప మొదలైన పాదులు పెట్టారు. ఆయన కష్టజీవి. భగవంతుడు తనకిచ్చిన దాంతో సంతృప్తిగా ఆనందంగా కాలం వెళ్లదీస్తున్నారు. మిగిలిన ఇద్దరు పిల్లలకు పెళ్లి పేరంటం చేసి ఎప్పుడు తన బాధ్యతలు తీర్చుకుందామని ఆలోచిస్తూ ఉంటారు. తమ్ముడు పరశురాం తమ సొంత ఊర్లో వ్యవ-సాయం చేస్తాడు. ఒక ఎకరం భూమిలో కొబ్బరి నిమ్మ తోటలు పెంచుతున్నాడు. తనకు భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఆయన తల్లి అన్నపూర్ణ వాళ్ళ దగ్గర ఉంటుంది. చెల్లెలు లలితమ్మ, భర్త ఇద్దరు పిల్లలు ఒక అమ్మాయి అబ్బాయి వేరే ఊర్లో ఉంటారు.

పండుగలకు పబ్బాలకు అందరూ కలుసుకుని ఎంతో సంతోషంగా గడుపుతారు. కార్తిక మాసం వచ్చిందంటే అన్నపూర్ణమ్మ గారు తమ చెల్లెలు సీతమ్మ గారి ఇంట్లో ఉండి, వాళ్ళ ఇంటిదగ్గర చెరువులో స్నానం చేసి పొద్దు-న్నే గుడిలో దీపారాధన చేసుకొని ఇంటికి వస్తారు. పిల్లలు ఎవరైనా సాయం వస్తే తీసుకెళ్తూ ఉంటారు. ఆవిడకి దైవభక్తి ఎక్కువ. రామాయణ భారతాలు భాగవత కథలు అందరికీ చెబుతూ పాటలు, పద్యాలు పిల్లలకి నేర్పిస్తూ ఉంటారు. ఎక్కువసేపు ధ్యానం చేసుకుంటూ ఒత్తులవి చేస్తూ కాలం గడుపుతారు. మార్గశిర మాసంలో పొద్దున్నే ప్రసాదాలవి చేసి, దేవుడికి నైవేద్యం పెట్టి, కీర్తనలవి పాడుతూ, ప్రసాదం అందరికీ పంచి పెడుతూ ఉంటారు. సాయంత్రం పిల్లలంతా చేరి ఆవిడతో గడుపుతూ తమ సందేహాలు అన్ని అడుగుతూ ఆనందంగా ఉంటారు.

(సశేషం)

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సంబరాలు














తెలంగాణ తల్లి స్ఫూర్తిగా..
కోటి మంది మహిళలను
కోటీశ్వరులను చేసే దిశగా...
ప్రజా ప్రభుత్వం...

# ఇందిరా మహిళా శక్తి

మన తెలంగాణ ఆడబిడ్డలందరికీ..

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

8 మార్చి, 2025 సా.6:00 గం.లకు | వేదిక: పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్





TELANGANA RISING

అభయహస్తం

**మెరుగైన జీవన ప్రమాణాలు**

- రూ.500కే గ్యాస్ సిలిండర్
- 200 యూనిట్ల ఉచిత కరెంటు
- రూ.10 లక్షల ప్రమాద బీమా

**వ్యాపారవేత్తలుగా మహిళలు**

- 1000 MW సోలార్ పవర్ ప్లాంట్లు
- ఇండస్ట్రియల్ పార్కుల్లో 5% ప్లాట్లు
- జిల్లాకో పెట్రోల్ బంకు
- 106 షాపులతో ఇందిరా మహిళా శక్తి బజార్

**స్వయం ఉపాధి**

- 196 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు
- విద్యార్థులకు యూనిఫాంల తయారీ
- 22 ఇందిరా మహిళా శక్తి భవనాలు
- 'మీ సేవా' కేంద్రాల ఏర్పాటు

**అవకాశాలతో అందలం**

- ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- డైరీ సహకార రంగంలో 40 వేల మంది సభ్యులకు శిక్షణ
- ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ
- అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు

**ఆర్థిక స్వేచ్ఛ**

- రూ.లక్ష కోట్ల రుణాలు
- రూ.350 కోట్ల వడ్డీ రాయితీ చెల్లింపు
- ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు

జారీ చేసిన వారు : స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం